ఆంధ్ర సేఫ్ కంపెనీ
(H.O.) విజయవాడ-1.
బ్రాంచి: విలూరురోడ్-విజయవాడ-2
మెయిన్ రోడ్ - వీరాల.
ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు
ఆఫీసు ఫర్నీచరు మొదలగునవి
అనేక సంవత్సరముల అనుభవంతో
తయారుచేసి యివ్వబడును.
నేడే సంప్రదించండి
ఫోన్ నెం 1441
2002

ఆంధ్రపత్రిక

301653
Regd. No. M 1118
FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం : 50 సంచిక 46

కె.వీ.ఆర్.గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

శుక్రవారం 17-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

అంతరిక్షంలో అమెరికా వ్యోమగామి విజయయాత్ర

భూమి చుట్టూ 22 సార్లు గార్డన్ కూపర్ ప్రదక్షిణం: కొత్త రికార్డు

క్రిందివారి ప్రశ్నలకు పైనుంచి జవాబులు

లండన్, మే 16 :

అమెరికన్ల వ్యోమయాత్రలో శ్రీ గార్డన్‌కూపర్ కొత్త రికార్డు సాధించారు. ఇంతవరకు అంతరిక్షంలో భూప్రదక్షిణాలు చేసిన అమెరికన్‌లు శ్రీ కూపర్ వున్నంతసేపు అంతరిక్షంలో వుండలేదు. భారత కాలమానంప్రకారం గం॥ 11-54 నిమిషాలకు ఆయన తన 11 వ భూప్రదక్షిణాన్ని పూర్తి చేశారు.

భూప్రదక్షిణసందర్భంలో అనేకస్థావరాలలోవున్న సాంకేతిక నిపుణులు వేసిన ప్రశ్నలకు కూపర్ సమాధానాలు అందించారు. తాను కులాసాగా భూపరిభ్రమణం సాగిస్తున్నట్లు తెలియజేశారు.

ఏడు ప్రదక్షిణాలయిన తర్వాత మరో 10 ప్రదక్షిణాలను ఉత్తర్వు జారీచేయబడింది. అనుకున్న ప్రకారం 22 ప్రదక్షిణాలు ఈయన పూర్తి చేయగలడనే అంతా భావిస్తున్నారు. ఏడవ ప్రదక్షిణం పూర్తిఅయ్యేవరకి శ్రీకూపర్ 153186 మైళ్లు ప్రయాణం చేసినట్లు కర్నల్ జాన్‌పవర్ ప్రకటించారు. ఈ ఏడవ ప్రదక్షిణంలోనే ఆయన వ్యోమనౌక చైనా మీదుగా పోయింది.

విజయయాత్ర

కేప్‌కానవెరాల్, మే 15: 36 ఏళ్ల అమెరికన్ వ్యోమగామి శ్రీకు డు, శ్రీ గార్డన్ కూపర్‌ను నేటి మధ్యాహ్నం 1 గం 4 నిముషాలు ఇవటమండి ఆ తరక్షం లోనికి పంపారు. వారిని ఫెయిత్ 7 మెర్క్యురీ వ్యోమనౌకలో ఉంచి దానిని 95 అడుగుల ఎత్తు అట్లాస్ బూస్టర్‌రాకెట్ ద్వారా అంతరిక్షంలోనికి పంపారు. వారు భూమిచుట్టూ 22 సార్లు ప్రదక్షిణం చేసి రావలసియున్నది.

రాకెట్ అంతరిక్షంలోనికి వెళ్లిన 1 ని 5 సెకన్లు యుత్రాలన్నీ సరిగా పనిచేస్తున్నట్టు శ్రీ కూపర్ సమాచారం అందజేశారు. కిటికీ గుండా సూర్యరశ్మి లోనికి రావటం ప్రారంభించిందని వారు తెల్పారు.

ఆ సమయంలో రాకెట్ 200,000 అడుగుల ఎత్తున ఉన్నది.

5 నిమిషాల తర్వాత వ్యోమనౌక బెరుముడా మీదుగా గంటకు 17,500 మైళ్ల కక్ష్య వేగాన్ని అందుకుని అట్లాస్ రాకెట్‌నుండి విడిపోయింది. శ్రీ కూపర్ విజయవంతంగా ఒక సారి భూప్రదక్షిణ చేశారు. ప్రతి 88.7 నిమిషాలకల్లా వారు ఒకసారి భూప్రదక్షిణచేస్తారని అంచనా గంటకు 17544 మైళ్ల చొప్పున మొత్తం 22 ప్రదక్షిణలు చేయటానికి 1½ రోజు పడుతుంది.

నేటిరాత్రికి శ్రీ కూపర్ రెండుసార్లు భూప్రదక్షిణ చేస్తున్నారు. ఈ వ్యోమయాత్ర చాలా సరదాగా ఉన్నదని వారు వర్తమానం పంపారు. గంటకు 17,546 మైళ్ల వేగాన్ని వారు అందుకున్నారు.

శ్రీ కూపర్ మొదటిసారి భూప్రదక్షిణను జయప్రదంగా జరపటంతో కేప్ కానవెరాల్ ప్రయోగస్థలంలోని అధికారులు ఎడుసార్లు భూప్రదక్షిణలను చేయటానికి శ్రీ కూపర్‌కు అనుమతించారు. ఏడవసారి భూప్రదక్షిణను జరుపుతున్నప్పుడు 16 భూప్రదక్షిణలకువారిని పంపటమా, లేదా అనే విషయాన్ని అలోచిస్తారు. ఆ తర్వాత 17 వ భూప్రదక్షిణ జరుగుతున్నప్పుడు పూర్తిగా 22 భూప్రదక్షిణలను చేయటమా, లేదా అనే విషయాన్ని ఆలోచిస్తారు.

ఏమైనంతనైనా శ్రీ కూపర్ కేదైనా కష్టంకలగితే వారిని భూమిమీదికి తీసుకువస్తారు.

అన్న ఈ వ్యోమయాత్ర ప్రారంభం కావటానికి యున్నప్పటికీ చివరిక్షణంలో కొన్ని చిక్కులు ఏర్పడటంవల్ల వ్యోమనౌక ప్రయోగాన్ని నేటికి వాయిదావేశారు. ఆ ప్రయోగం నేడు నిర్విఘ్నంగా కొనసాగింది.



వ్యోమగామి గార్డన్ కూపర్ అంతరిక్ష ప్రయాణపుదుస్తులు ధరించి అంతరిక్షపు నౌకమందసంలో ప్రవేశిస్తున్నప్పుడు తీసిన ఫొటో. ఆయన ప్రస్తుతంచేస్తున్న భూప్రదక్షిణంలో మొత్తం 34 గలుతల 20 నిముషాలు పర్యటించి, పసిఫిక్ సముద్రంలోని మిడ్‌వేదీవికి సమీపంగా 60 మైళ్ల దూరంలో దిగుతున్నారు.— యు. పి. ఐ.

వాషింగ్టన్‌లో యి. యి. కే

అధికారులతో మంతనాలు ప్రారంభం

వాషింగ్టన్, మే 16: భారత-అరికరక్షణ విభాగ సంయోజన శాఖామాత్యులు శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న సాయంత్రం అమెరికాలో అధికారులతో మంతనాలు ప్రారంభించారు.

మొట్టమొదటగా ఆయన నిన్న సాయంత్రం అమెరికా విదేశాంగశాఖ ఉపకార్యదర్శి శ్రీ ఆవరల్ హారిమన్‌ను కలుసుకుని మాట్లాడారు.

ఈమంతనాలలో భారతరాయబారి శ్రీ బి. కె. నెహ్రూ,భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌గూడా పాల్గొన్నారు.

తర్వాత శ్రీ కృష్ణమాచారి అమెరికా విదేశాంగశాఖ రక్షణశాఖ ఉద్యోగులతో మంతనాలు సాగిస్తారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీనిగూడా కలుసుకుంటారు.

శ్రీ చెస్టర్ బౌల్స్‌తో మంతనాలు జరుపుతారు.

చైనీయులచే నేపాల్ ప్రాంతాల ఆక్రమణ

—స్థానికపౌరుల నిరసన

గాంగ్టక్, మే 16 : నేపాల్ తూర్పు ప్రాంతంలోని ధన్‌కొట్టా జిల్లాలో కొన్ని ప్రాంతాలను చైనీయులు యిటీవల ఆక్రమించినట్లు విశ్వసనీయమైన యిక్కడి నేపాలీ వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ సంవత్సరారంభంలో చైనా నేపాల్ సరిహద్దు ఒడంబడిక సంతకాలైన పిమ్మట యీ పని జరిగింది.

చైనీయుల ఆక్రమించుకున్న ప్రదేశాలలో, సాలుదారన్. తాలే, దారన్, రనీదన్, హూహూన్, కామన్ ఖోలా మొదలైనవిఉన్నాయి. సరిహద్దు ఒడంబడికలో యివి 'చైనా ప్రాంతా'లుగా రిగణింపబడ నేమో తెలియదు.

నేపాలీ వర్గాలవారు చెబుతున్న దానిబట్టి, యీ ప్రాంతాలు నేపాల్ ప్రత్యక్ష ఆజమాయిషీలో ఉన్నాయనీ, రికార్డులనుబట్టి గూడా యీ విషయం స్పష్టపడుతున్నదనీ తెలుస్తున్నది. 1831 లో యీ ప్రాంతాలు యుద్ధమూవ్యాన్ని అప్పటి నేపాల్ మహారాజు గిరిజన వాయకులకు అప్పగించి ఉన్నారు.

అయితే చట్టరీత్యా యిని నేపాల్ రాజు అధీనంలోనే ఉన్నాయి.

ఇప్పుడు చైనా ఆక్రమణలో వుంటున్న ప్రాంతాల సరహద్దున ఉన్న నేపాలీ జనాభా, యిటీవల ఫెడస్ తిహాతంగావద్ద సమావేశమైనట్లు, చైనీయులకు యిష్టమైన 'బహుకృతి'పై నేపాల్ రాజు మహేంద్రకు సమిష్టి అధిక్షేపణ తెలిపినట్లు తెలిసింది. ఈ ప్రాంతాల బదిలీగురించి ఏ సరహద్దున ప్రజలకు ముందుగా తెలియజేయలేదని గూడా వారు ఫిర్యాదుచేశారు. ఈ ప్రాంతాలను ఆక్రమించిన తరువాత చైనీయులు, టిబెటన్ కార్మికులను, చైనా పౌరులను యింకా సైన్యాలను గూడా అక్కడికి తరలించారని, అంతేకాకుండా నదుల మీదుగా ఆనకట్టలు గుదారాలు గూడా చేస్తున్నారనీ యీవార్తలవారు వెల్లడించారు.

రష్యా చైనా చర్చలకు సుస్లోవ్ నాయకత్వం

మాస్కో, మే 15 : రష్యన్ సిద్ధాంత నిపుణుడు, శ్రీ మైఖేల్ సుస్లోవ్ జూలై 5 వ తేదీన ఇచట చైనా ప్రతినిధి వర్గంతో చర్చలు జరిపే రష్యన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారని నేటి రాత్రి రష్యా వార్తా సంస్థ టాస్ ప్రకటించింది. ప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులు శ్రీ యూరీ అండ్రాపాడ్, శ్రీ ఎనిడ ఇల్యిచేవ్, శ్రీ బోరిస్ పొనొమరెవ్, శ్రీ స్టీపన్ చెర్వొనెంకో వీరిలో చివరివారు చైనాలోని రష్యన్ రాయబారి. మొదటి ఇద్దరు రష్యా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శులు శ్రీ బోరిస్ కేంద్ర కమిటీ సభ్యుడు.

కాశ్మీర్ పై ఢిల్లీ చర్చలు

న్యూఢిల్లీ, మే 16 ఇవ్వాళ్ల ఉదయం భారత పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలమధ్య తిరిగి మంతనాలు ప్రారంభమై ఒక అరగంటపాటు సాగాయి. ఈ సమావేశం గం. 11-45 నిమిషాలకు ప్రారంభమై గం 12-20 నిమిషాలకు ముగిసింది.

భారతదేశం తరపున సర్దార్ స్వరణ్ సింగ్ ఆయన సహోద్యోగులు, పాకిస్తాన్ తరపున శ్రీ భుట్టో, ఆయన సహోద్యోగులు ఈ మంతనాలలో పాల్గొన్నారు.

14 మంది మృతి

కాబూలు నది వరదలఫలితం

కరాచి, మే 15 : కాబూలు నది, దాని ఉపనదులు నొమూన్, షిల్మాన్‌లకు సంభవించిన వరదలు సంభవించాయి. ఈ వరదలలో 14 మంది మరణించటమో లేక వారిని గురి తెలియకపోవటమో జరిగిందని పెషావర్‌నుండి వార్తలు అందాయి. గత ఆరువారాల్లో సంభవించిన వర్షాలు కురవటంతో ఈ నదులు వరదలు పొలయ్యాయి. ఈ వానలవల్ల పశువు, గోధుమ పంటలకు అపారనష్టం సంభవించింది.

భారత్‌కు సైనిక సహాయంపట్ల పాక్ అధిక్షేపణ అర్థంలేనిది

కృష్ణమాచారి వ్యాఖ్య: కెనడాలో చర్చలు ముగించుకొని వాషింగ్టన్‌కు ఆగమనం

వాషింగ్టన్, మే 15: చైనీయులవల్ల కలిగిన బెడదను ఎదుర్కొనగలిగేందుకు భారత దేశానికి పాశ్చాత్యరాజ్యాలు సైనిక సహాయం చేయటం పట్ల పాకిస్తాన్ ఎందుకు అధిక్షేపణ తెల్పుతున్నదో తమకు అర్థంకావటంలేదని నేడు ఇక్కడకు వచ్చిన భారత ఆర్థిక, రక్షణ వ్యవహారాల సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పారు.

చైనీయులలో తాను జరుపుతున్న పోరాటంవల్ల పాకిస్తాన్‌తో తనకుగల సంబంధాలు దెబ్బతినవలసిన అవసరం భారతదేశానికి కనిపించటం లేదనికూడా ఆయన అన్నారు.

"పాకిస్తాన్‌తో మా సంబంధాలు ఉండవలసినంత బాగా ఉండకపోతే అందుకు వేరే కారణాలు ఉండవచ్చు. మా సంబంధాలలో ఏర్పడిన చిక్కులను తొలగి చుకునేందుకు మేము ప్రయత్నిస్తున్నాం." అని శ్రీ కృష్ణమాచారి వివరణ చేశారు.

భారతదేశానికి అమెరికా సైనిక సహాయం విషయమై ఉన్నతస్థాయిలో సంప్రదింపులు జరపడానికి శ్రీ కృష్ణమాచారి నేటి ఉదయం ఒట్టావానుంచి ఇక్కడకు వచ్చారు.

భారత సరిహద్దుల్లోని వివిధ ప్రాంతాలలో చైనీయులు సైనిక సన్నాహాలు కొనసాగిస్తున్నారనీ, అందువల్ల భారతదేశం చైనీయుల దాడికి సంసిద్ధంగా ఉండాలనీ ఆయన తెల్పారు.

దాడి మూడు వారాలలోగాని, ఆరు మాసాలలోగాని, సంవత్సరంలోగాగాని జరుగవచ్చుననీ అది చైనీయుల ఇష్టాయిష్టాలమీద ఆధారపడి ఉన్నదనీ చెప్పారు.

చైనీయుల దురాక్రమణవల్ల ఆసియాలో ఏర్పడిన పరిస్థితిగూర్చి ప్రభుత్వాధినేతలతో సమాలోచనలు జరపటమే తాము ఇక్కడకు రానటంలోగల ఆంతర్యమని మంత్రి చెప్పడంచారు.

చైనీయులవల్ల ఒక్క భారతదేశానికేగాక, ఆగ్నేయ ఆసియాలోని ఇతర రాజ్యాలకు కూడా ప్రమాదం ఏర్పడిందన్నారు. అయితే ఇతర రాజ్యాలు ఇప్పుడు అనుకోకపోవచ్చునని చెబుతూ, "చైనీయులవల్ల కలిగే ప్రమాదం చాలా పెద్దదనీ, స్వతంత్రదేశంగా భారతదేశం మనుగడకే ముప్పు ఏర్పడవచ్చునని మేము మాత్రం భావిస్తున్నాము" అని ఆయన తెల్పారు

"భారతదేశం ఏ స్థితిలో ఉన్నదో, దానికంటే తక్కువ రక్షణ శక్తిగల ఇతర దేశాలు కూడా ఆ స్థితిలోనే ఉన్నాయని మేము భావిస్తున్నాము"నని కూడా చెప్పారు.

కొత్తగా, భారతదేశంలో అమెరికా రాయబారిగా నియమితులైన శ్రీ చెస్టర్ బౌల్స్, భారత, కెనడా దేశాల దౌత్య ప్రతినిధులు శ్రీ కృష్ణమాచారికి వీడ్కోలు సమావేశంలో స్వాగతం చెప్పారు

దీర్ఘకాలిక ప్రాతిపదికపై పాశ్చాత్య రాజ్యాలు భారత దేశానికి సైనిక సహాయం అందించబడేసే విషయమై శ్రీ కృష్ణమాచారి ఇదివరకే అమెరికా, కెనడా దేశాలలో సంతనాలు జరిపారు. ఈ సంప్రదింపులు బ్రిటిష్ అధికారులను కలుసుకోనటంలోగల సమాలోచనలు సమాప్తమవుతాయి.

భారతదేశం తన దీర్ఘకాలిక రక్షణావసరాలకుగాను 130 కోట్ల డాలర్ల సహాయం అర్థించిందనీ, ఈ సహాయం మూడు సంవత్సరాలలో సమకూర్చవలసివుటుందనీ వార్తలు వెలువడ్డాయి.

నదీజలాల వివాదం :

దర్యాప్తుసంఘంవస్తే ప్రభుత్వం సహాయనిరాకరణ చేయాలి

వివిధ పక్షాల ప్రవర్తనపై శ్రీ తెన్నేటి విశ్వనాథం వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 15 :

"ముళ్ళింపు ప్రతిపాదనలో తెల్లా అసౌష్టవము, రాజ్యాంగవిరుద్ధముగా ఉన్నదీ చూపించడానికి యత్నించాను. దీనిని వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రభుత్వముపైన, ప్రతిఘటనలో ప్రభుత్వాన్ని బలపర్చవలసిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రజలపైన ఉన్నది. అనమ్మతి తెలిపినప్పటికీ ఏదైనా దర్యాప్తుసంఘం వస్తే రాష్ట్రప్రభుత్వము దాని తెల్లంటి సహకారము ఇవ్వకూడదు" అని నేషనల్ డెమొక్రట్ల నాయకుడు శ్రీ విశ్వనాథము అన్నారు.

పార్టీల ప్రవర్తనను వివరిస్తూ ఆ సమావేశములో జరిగింది వప్పందముగాదని మైసూరు వాదిస్తోందనీ అయితే ప్రణాళికా సంఘంభారత ప్రభుత్వము 1951 లో అంతర రాష్ట్రీసమావేశములో జరిగింది వప్పందముగానే పరిగణిస్తున్నారని, కొన్ని సందర్భాలలో మైసూరువారు కూడా 'అవార్డు' అనే మాట వాడారని శ్రీ విశ్వనాథము చెప్పారు.

శ్రీ విశ్వనాథము ఇంకా ఇలా అన్నారు. "సమావేశము ముగిసిన తరువాత ప్రణాళికా సంఘంవారు పైవప్పందమును ధృవపరచినట్లు తమ అంగీకారమును తెలియచేయవలసిందిగా నివాదానికి సంబంధించిన రాష్ట్రాలకు వ్రాశారు. దానికి, మద్రాస్ ప్రభుత్వము వప్పందమును ధృవపరచినట్లు ప్రభుత్వ కార్యదర్శి సమాధానము ఇచ్చారు. 1951 జూలై 27, 28 తేదీలలో కృష్ణా గోదావరి నదీజలాల వినియోగముపై అంతర రాష్ట్రీ సమావేశములో జరిగినవప్పందమును రాష్ట్రీ ప్రభుత్వము ధృవపరచినట్లు మధ్యప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి కూడా వ్రాశారు.

మైసూరు ప్రభుత్వము కూడా కేటాయింపుపద్ధతి. వెయ్యి టి. యం. సీలవరకు సమ ప్రవాహమునకు, వెయ్యి టి. యం. సీలకు మించినదానికి ఇప్పుడు సూచించిన పద్ధతి పద్ధతి ఇంతకు పూర్వపు వుత్తరప్రత్యుత్తరాలలో సూచించినట్లు అంగీకారయోగ్యమేనని అన్నారు."

వాగాడ్డువ సాగర్‌మీద ప్రణాళికా సభకాలసంఘం ఇలా చెప్పింది: "వివిధరాష్ట్రాల మధ్య కృష్ణానదిజలాల కేటాయింపు పద్ధతి 1951 అవార్డులోనైనా వుండాలని బృందము సూచిస్తోంది."

"1961 జూన్ 4 వ కేంద్రప్రభుత్వము 1960 జూన్ 4 వ తేదీతో ఈ వ్యవహారానికి సంబంధించిన రాష్ట్రాలకు రాష్ట్రాల పునర్నిర్మాణము దృష్ట్యా తాత్కాలికి కేటాయింపులు సూచిస్తూ ఒక లేఖ వ్రాసింది, "కృష్ణా గోదావరిజలాల వినియోగమునకు సంబంధించిన 1951 వప్పందానికి నర్దుబాట్లకు సంబంధించిన ప్రతిపాదనలు" అని ఆ వుత్తరమునకు శీర్షికగావుంది.

మైసూరు ప్రభుత్వము, 1960 సెప్టెంబరులో అనంపూర్‌లో జరిగిన అంతరరాష్ట్రీ సమావేశములో ప్రణాళికా సంఘానికి ఇచ్చిన మొదటి మెమోరాండములో వ్యాయంగా లేదంటూనే ఆ వప్పందాన్ని 'అవార్డు'గా పేర్కొన్నది. ఆ పత్రమును వప్పందము గాదనిగాని, అవార్డు కాదనిగాని అనేటంతదూరము వెళ్లలేదు అప్పుడు, ఇదేగాక 1951 లో మైసూరు కృష్ణకు వంద మైళ్ల దూరానవుంది. మైసూరులో పుట్టి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణలో చేరే తుంగభద్ర వున్నందున వారువచ్చారు. తుంగభద్రకు సంబంధించి మైసూరు, మద్రాస్‌లమధ్య జరిగిన వప్పందము 1951 సమావేశముద్వారా ఏమీ మారలేదు. రాష్ట్రీ పునర్నిర్మాణచట్టము ద్వారా సంక్రమించిన ప్రాంతాలకు సంబంధించినంతవరకు వప్పందమును ఆ ప్రాంతాలను పాలిస్తున్న రాష్ట్రాలు ధృవపరచివున్నాయి.

వప్పందముగూర్చి మాట్లాడే అర్హత మైసూరుకులేదు. వప్పందము పున్నా లేకపోయినా, మొట్టమొదటిసారి ఏర్పడిన తగాదా అయినా ప్రభుత్వ వ్యాయకూర్తి నియమించే ట్రిబ్యునల్‌ద్వారా పరిష్కరించుకోవడము న్యాయమైనమార్గము. నిర్ణీతఫారములో విన్నము పొందినరాష్ట్రము పెట్టుకొనే పిర్యాదును స్వీకరించి ట్రిబ్యునల్‌కు పంపడము మినహా ఎక్స్‌క్యూటివు అధికారము ఏమీలేదు."

గుల్జారీనందనియామకము ఆశాస్త్రీయము రాజ్యాంగవిరుద్ధమంటూ శ్రీ విశ్వనాథము ఇల్లా చెప్పారు: "గుల్జారీనందం ఏర్పాటు రాజ్యాంగవిరుద్ధము, ఇందుకు సంబంధించిన కారణాలకు వ్యతిరేకమని తేలింది. రాజ్యాంగ విరుద్ధమైనసంఘం సిఫార్సులను అమలు జరుపబూనడము, కృష్ణలోకి గోదావరి జలం మళ్లింపు సాధకాలను పరిశీలించడానికి బృందము ఏర్పాటుమరీ రాజ్యాంగ విరుద్ధము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా ఇది తెలుసును. పార్టీ అనుబంధములు, మొగమాటము లేకుండా ప్రతిఘటనకు పూనుకోవాలి. గుల్జారీ సంఘం నియామకమును ప్రతిఘటించకపోవటవల్లనే ఈ చిక్కుల్లో పడ్డాము.

గోదావరి నీటిని మళ్లించే ప్రతిపాదన ఆచరణయోగ్యమైనదని గానీ 1952 లో ఖోస్లా సంఘం స్పష్టముచేసింది.

ఖోస్లా ఏమన్నారంటే "ఇప్పుడున్నదెల్లా అంతకు గోదావరి నీరు సరఫరాచేయవచ్చునా అనే ప్రశ్నవస్తుంది. గోదావరి భేసిన్‌కు కృష్ణకు వున్నంత పదమటికేమీ ప్రాంతాలు లేవు. కాలం బాగుండకపోతే గోదావరిలో కృష్ణలోకి నీరు తక్కువగా వుంటుంది.1899-1900 సంవత్సరములో గోదావరిలో నికర ప్రవాహములో 18% వుంటే కృష్ణలో 15% వుంది. అందువల్ల కృష్ణ డెల్టాను [illegible] ఆయన 35 మైళ్లలో పులిచింతల దగ్గర వుంటుంది. విజయవాడదగ్గర దాకుకు దిగువన నదికి నీరు లభించే ప్రాంతము 6,400 చదరపు మైళ్ళుండి వర్షాకాలములో విజయవాడకుచేరే ప్రవాహములో 6.25% సరఫరా అవుతుంది. కాలమాన పరిస్థితులు బాగావున్న సంవత్సరము ప్రవాహము 200 టి. యం. సీలు వుంటుంది. ఇదులో కనీసము 90% డెల్టాలో సాగుకు లభ్యమవుతుంది. 10½ లక్షల ఎకరాల సాగుకు 161 టి. యం. సీలు కావాల్సి వుంటుంది. అందువలన గోదావరినుండి లభ్యమయ్యేది 70 టి. యం. సీలు మాత్రము వుంటుంది. మొదటి పైరు కాలములో ఆఖరు రిజర్వాయరు దగ్గర 20 టి. యం. సీలోవాటు నిద్యుత్‌ను నిలబెట్టుటకు 50 టి. యం. సీలు కావాలి. ఇందువలన మళ్లింపు అవకాశము 20 టి. యం. సీలకు తగ్గుతుంది.

ఈ అవసరాలనుబట్టి గోదావరి నుంచి మళ్లింపు 130 టి. యం. సీలకు మించకపోవచ్చును. 110 టి. యం. డీలకు తగ్గే అవకాశముకూడా వుంది. ఇంత తక్కువ నీరులో నిర్మించబడుచున్న ప్రాజెక్టులు ఎంతవరకు లాభదాయకమో సందేహమే అవుతుంది.

ఏమల్లింపు పథకము క్రిష్ణదైవా గోదావరి ప్రాంతాలకు గోదావరి జలాలపై ముందు హక్కు వుంటుందని గోదావరి జేసిన్ అవసరాలు తీరిన తరువాత మిగిలే జలమే మళ్లించబడుతుందని చెప్పవలసి వస్తుంది.

దేశరక్షణ బాండ్లలో సురక్షితముగా మదుపుపెట్టండి

పరతులులేకుండా నేపాల్‌కు సహాయం

రాజ్యాలు సహాయం చేస్తున్నాయి

నెహ్రూ విస్పష్టప్రకటన: ఏసమస్యపైనా ఒత్తిడిగూడా చేయడంలేదని వివరణ

న్యూఢిల్లీ, మే 16

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి పాశ్చాత్యరాజ్యాలు ఎటువంటి పరతులులేకుండా సహాయం చేస్తున్నాయని, ఇందుకోసం ఏ సమస్యపైనా తమ్ము వారు ఒత్తిడిచేయడం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిన్న ఇచ్చట విశదం చేశారు

[illegible] పుచ్చుకుటున్నా, భారతదేశం తన తటస్థవిధానాన్ని మార్చుకోవలసిన అవసరంలేదని, ఆ విధానాన్నే భారత్ అనుసరిస్తుందనిగూడా ఆయన ఈ సందర్భంలో వివరించేశారు.

మిత్రరాజ్యాలు చేస్తున్న సహాయానికి, వార్సా సమస్యకు సంబంధంలేదని, ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి భారతదేశం విస్పష్టమైన సిద్ధంగానే వున్నదని గూడా ఆయన చెప్పారు.

"భారతదేశం, పాకిస్తాన్‌లు పూర్వం ఒకే దేశంగా వుండేవి. అందువల్ల ఆ దేశంతో సన్నిహితసంబంధాలు నెట్టుకొనడం సహజం. కాలక్రమంలో మా ఉభయదేశాలమధ్యను వున్న సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కాగలవనే నేను నమ్ముతున్నాను. ఇందుకోసం శ్రీ అయూబ్‌తో మంతనాలు జరపడానికి నాకు ఎటువంటి అభ్యంతరాలేదు. నేను ఆ మధ్య పాకిస్తాన్‌కు వెళ్లినప్పుడు ఆయన్ను ఆహ్వానించానుగూడాను. అందువల్ల ఈ సమావేశం ఏర్పాటు విషయంలో నాలో ఏ ఏమీలేదు" అన్నారు.

65 సంవత్సరాలు నిండి రిటైర్ అయిన తర్వాత కాలం గడపడం కష్టంగా వయోవృద్ధులకోసం స్థాపించిన విశ్వవిద్యాలయం స్థాపించారు. తత్వశాస్త్రం, సాహిత్యం, ఆధునికభాషలు వీనిలో నేర్పుతారు:

కావలెను

శాల్వలకు, చీరలకు,పర్ఫ్యూమ్స్ ఏజెంట్లు కావలెను. వివరములు, ఉచిత నమూనాలకు హిందీ, లేక ఇంగ్లీషులో వ్రాయండి. Gaudsun Mills, 367, Industrial Area A, Ludhiana-3.

ఆఖరు వారము
సెలెక్ట్ (మద్రాసు) లో
రోజూ 3 ఆటలు
నాట్య నటించిన శాంతారాం వారి
సెహెరా (ఈస్ట్రిమన్‌కలర్)
ఆదివారం ఉ॥ 10 గంటలకు
నటీ సుకన్య (తెలుగు)

కావలెను

మద్రాసు, బెంగుళూరు, మధురై, తిరుచినాపల్లి తెరువబడు బ్రాంచీలకు సమర్థులైన స్త్రీలు/పురుషులు ఫ్యూన్లు, గుమాస్తాలు, అకౌంటెంట్లు, మానేజర్లు, ఫీల్డు ఆఫీసర్లు కావలెను. మంచి జీతం స్కేలు. వివరములకు Multiways Finance (Chit Fund) (P) Ltd. Teliwada, Delhi కి వ్రాయవలెను.

మీకు కావలసిన
స్ప్రింగ్ స్టీల్ ఫ్లాట్లకు మరియు
మేలిరకమైన సేద్యపు ఉక్కుతాత్రలకు &
ఎనిమిది పలకల గునపములకు
:సంప్రదించండి:
మెసర్స్. విరుధునగర్ స్టీల్ రోలింగ్ మిల్స్ లిమిటెడ్
54, ఎ. పి. జి. గరల్స్, స్కూలు వీధి.
కామరాజనగర్, విరుధునగర్.
- CHARI

దక్షిణ రైల్వే
గుంతకల్లు డివిజను — ఎలక్ట్రికల్ బ్రాంచి
ప్రకటన నెం. G/E/Advt/4
టెండరు నోటీసు

దిగువ తెల్పిన పనులకు డివిజను మూపరింటెండెంటు (ఎలక్ట్రికల్) దక్షిణ రైల్వే, గుంతకల్లు వారిచేత ప్రత్యేకమైన సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	టెండరు నెం.	పని వివరము	పని సుమారు విలువ	చెల్లింప వలసిన ఎర్నెస్టు సొమ్ము
			రు.	రు.
1.	G/E/1/63	గుంతకల్లు – 200 యూనిట్ల టైపు I గృహములకు (డాబా సమూనా) ఎలక్ట్రిక్ పనులు	40,000	1,000
2.	G/E/2/63	గుంతకల్లు – 132 యూనిట్ల టైపు II గృహములకు (డాబా సమూనా) ఎలక్ట్రిక్ పనులు	45,000	1,125

షరతు:
1. డివిజనల్ సేమాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లువారికి ఎర్నెస్టుమని చెల్లించుటకు ఆఖరు తేది: 11—6—63 మ॥ 12-00
2. టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది: 12—6—63 మ॥ 2-00
3. టెండర్లు తెరచు తేది 12—6—63 సా॥ 3-00

టెండరు డాకుమెంట్లకై డివిజనల్ సేమాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి రు. 5/- చెల్లించి పొందిన రసీదును దిగువ నంతకముదారుని ఆఫీసులో దాఖలుచేసి టెండరు డాకుమెంట్లను పొందవచ్చును. టెండరు డాకుమెంట్లకొరకు చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

ఎర్నెస్టు సొమ్మును టెండరులో తెలిపిన రీతిగ డిపిఓ/దక్షిణ రైల్వే/జిటిఎల్ వారిపేర డిపాజిట్టు చేయవలెను.

గుంతకల్లు.
8-5-63.
డివిజనల్ సూపరింటెండెంటు,
ఎలక్ట్రికల్) దక్షిణ రైల్వే.

టెండరు నోటీసు నెం. 35

ప్రాజెక్టు ఇంజనీరు, సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్ట్, హైదరాబాద్ (ఆ.ప్ర.) వారి యీ క్రింద వివరించిన పనులు చేయుటకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. డబ్ల్యు. డి పి.పి.డబ్ల్యు.డి., రైల్వేలు, ఎం.ఇ.ఎస్. వగైరాలయందు రిజిస్టరైన 1 వ తరగతి కంట్రాక్టర్లనుండి మరియు ప్రఖ్యాత ఫరములనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు సుమారు మొత్తం	చెల్లించ వలసిన ఎర్నెస్టు సొమ్ము	సేల్స్‌టాక్సుతో రోజాం/ఎం.ఓ.గా చెల్లించవలసిన టెండర్ డాకుమెంట్లు ఖరీదు	పనిపూర్తి కావలసిన కాలము
1.	సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్ట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ వద్ద ఫ్యాక్టరీఆవరణలోకాంటీను బ్లాకు నిర్మాణం (రీకాల్)	రు. 1,73,400	రు. 4,335	రు.వ్వై. 10.20	8 నెలలు
2.	ఫ్యాక్టరీ ప్రాంతమందు నిల్వయుంచబడియుండు బ్యాన్డెడ్ రాళ్ళనుండి 1½" గేజ్ మరియు ¾" గేజ్ గ్రనైట్ మెటల్ వగుల గొట్టి సరఫరా	60,000	1,500	6.12	5 నెలలు

1. టెండర్లు 10-6-1963 తేదీ సా॥ 3-30 గంటలవరకు అందుకొనబడును
2. టెండర్లను ఈ క్రింది నంతకముదారునికే 10-6-1963తేదీ సా॥ 4 గంటలకు తెరువబడును.
3. అయిటెముల స్పెస్యూల్సు, స్పెసిఫికేషను వగైరాలతోనున్న టెండరు ఫారములు 20-5-1963 వ తేదీ నుండి 31-5-1963 వ తేదీవరకు ఉ॥ 10 గంటల మొదలు సా॥ 3-30 గంటలవరకు ఆఫీసుపనిచేయు దినములలో విక్రయింపబడును. టెండరు డాక్యుమెంట్లకై చెల్లించిన విలువ తిరుగజమరాదు.
4. తమ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేయువారుమాత్రమే ఈ పనికి టెండర్లు పెట్టుటకు అర్హులు.
5. ఎం.డి.ఎస్.ఎస్./మద్రాసు హైవేస్ మాన్యుయల్ ప్రకారము పనులు జరుపబడును.
6. పని యిచ్చిన (7) దినములలోగా ప్రాజెక్టు అధికార్లు పూర్తిచేసిన అగ్రిమెంటు పాందుమీద సంతకముచేసి, విజయముపొందిన కంట్రాక్టరు అగ్రిమెంటు చేసికొనవలెను.
7. ఎర్నెస్టు సొమ్ము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో "ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" ఖాతాకు చెల్లించవలెను. పై పేరున బ్యాంక్ డ్రాఫ్టులు కూడ అంగీకరింపబడును. కాని చెక్కులు తీసికొనబడవు.
8. కంట్రాక్టరులు తమ రిజిస్ట్రేషను ప్రూఫులను మాపగోరినచో మాపవలెను.
9. ఇతర ప్రాంతములనుండి టెండరు డాక్యుమెంట్లు తెప్పించుకొనగోరు కంట్రాక్టరులు, తగిన వ్యవధి ఉండేట్లుగా దరఖాస్తు చేయవలెను. పోస్టులు ఆలస్యములకు యీ ఆర్గనైజేషన్ యేమాత్రము జవాబుదారి వహించదు.
10. కంట్రాక్టుల్ని పై రెండు పనులకు లేక ఒక్కొక్క పనికి వేరువేరుగా కొటేషన్లు తెలుపవచ్చును,

9-5-1963.
"గాంధిభవన్,"
హైదరాబాద్-ఏ. పి.
ఫార్ ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లి॥
(టి. వీరనాథ్ రావు)
ప్రాజెక్టు ఇంజనీర్.

వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి

విభేదాలు విస్మరించాలని సమితుల సార్పంచీలకు ముఖ్యమంత్రి హితవు:

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 15: పంచాయతి సమితుల సార్పంచీలు, ముఖ్యంగా మహేశ్వరం సమితి సార్పంచీలు, ప్రజలూ విభేదాలేవైనా వుంటే వాటిని విస్మరించి, అన్నివిధాలా వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి గట్టి కృషి చేయాలి అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌జిల్లా, ఇబ్రహీం పట్నం తాలూకాలోని మహేశ్వరం పంచాయతి సమితి బ్లాకుకు గత సోమవారం ప్రారంభోత్సవంచేసిన సందర్భంగా మహేశ్వరం ప్రజలను ముఖ్యమంత్రి అభినందించారు. గట్టి కృషి చేయాలని నలభయిస్తూ, అవసరమని భావించబడిన, సిబ్బందిని తగ్గించే విషయాన్ని లేదా కొన్ని పదవులను రద్దుచేసే విషయాన్ని ప్రభుత్వము ఆలోచిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇంజనీర్లు, వైద్యుల డాక్టర్లు, వైద్యులకు గాను ప్రభుత్వము దండిగా డబ్బు ఖర్చుచేస్తున్నది గనుక, వారి సేవను వినియోగించుకోవలసిందిగా ముఖ్యమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బావులు త్రవ్వుకోడానికి ప్రభుత్వమిచ్చిన డబ్బు కొన్ని సందర్భాలలో దుర్వినియోగము చేయబడుతున్నదని, ఇప్పుడు ప్రజాస్వామ్య అధికారం వికేంద్రీకరించబడి పుష్కలమనుక ప్రజాప్రతినిధులైనవారే ఈ దుర్వినియోగాన్ని అరికట్టాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ప్రజలు మేల్కాంచి, తమ సత్ప్రవర్తనద్వారా విమర్శకు చోటివ్వరని ఆశిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన-పంచాయతీరాజ్, వ్రణాళికల మంత్రి శ్రీ॥ మర్రి చెన్నారెడ్డి మాట్లాడుతూ, అధికార వికేంద్రీకరణవల్ల గ్రామీణ ప్రజలకు చాలా ప్రయోజనాలు కల్గాయని, అభివృద్ధికి అవకాశము కల్పించినట్లయిందని అన్నారు.

పరిశ్రమలమంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, సమితి కార్యకలాపాలు సాఫీగా జరుగడానికి ప్రజల సహకారమవసరమన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ భోజ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు తమకు యిచ్చిన అవకాశాలను వినియోగించుకొని పురోగమించడానికి ప్రయత్నించాలన్నారు. — మహేశ్వరం పంచాయతి సమితి బ్లాక్ అధ్యక్షుడు శ్రీ సురేంద్రరెడ్డి వందన సమర్పణ చేశారు.

మహేశ్వరం పంచాయతి సమితి ఏప్రిల్ 1 న ఏర్పాటు చేయబడినది.

ఋణము పొందండి

రు. 250నుండి10000 వరకు పెండ్లి, వ్యాపారం, ఇల్లు, కారు, స్కూటర్ వగైరాలకు సొంత వ్యక్తిగత ఋణాలు ఇవ్వబడును. ఈ సదుపాయము కేవలం ఉద్యోగస్తులకు మాత్రమే. Kuber Finance (P) Ltd., (K-44) AMRITSAR-5.

బస్సు అమ్మకము

1951 Model G. M.C. Bus,- మంచి ఎఫ్. సి.వరిస్థితులో నున్నది. ఎన్. సి. 38+2 రు. 6,500/-. Prabhu Transports(P)Ltd. Cuddalore N. T. (S. A. Dt.)

కావలెను

సంస్కృత పండితులు 2 (గ్రేడు I&II)
తెలుగు పండితులు 2 (గ్రేడు II)
లెక్కలు బి. ఇడి. లేక ఎల్.టి. I.
P.E.T. — 1 (హైయ్యర్ గ్రేడ్)
దరఖాస్తు ఈ క్రింది అడ్రసుకన్నను, వారు కాపీని ఓరియంటల్ స్కూల్సు ఇన్స్పెక్టరు, విజయవాడ,గారికిన్ను తె31-5-63 లోగా పంపవలెను: గవర్నమెంటు స్కీల్సు నివ్వబడును.(sd W. Subrahmanyam
Correspondent,
V. S. P. Sanskrit High School
Ongole

టెండరు నోటీసు

ఒంగోలు మునిసిపాలిటీ

రూ. 30,300/-ల ఎస్టిమేటు విలువగల మూడురోడ్లు, రెండు మరుగుకాల్వల పనులకు సీలువేసిన టెండర్లు ది 28-5-63 తేది 4 గంటలవరకు కమీషనరువారిచే తీసికొనబడును. టెండరు అదేరోజు గం॥4-30లకు తెరువబడును. టెండరు షెడ్యూలు కావలసిన వారు రు. 2/-మునిసిపల్ ట్రెజరీలోచెల్లించి ది 28-5-63 తేది వరకు పొందవచ్చును. పనివరములు ఇంజనీరింగు డిపార్టుమెంటులో తెలిసికొనవచ్చును. జి. శేషేంధరశర్మ
కమీషనరు.



పై ఫోటోలో యున్నది నేను మరియు నా భర్త బాబు అని పిలువబడుతున్న ఖాన్ (జగన్నాథంనాయుడు కుమారుడు). వాకు 1 సం॥ వయస్సు కుమారుడు గలడు. మరియు ప్రస్తుతం గర్భవతిని. నాభర్త మరం వివాహం చేసుకొన ప్రయత్నిస్తున్నట్లు తెలియుచున్నది అతనితో ఎట్టి వివాహసంబంధములు చేసుకొనరాదని మరియు అది చెల్లదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.
కె. కమల.

బ్రిటిష్ కార్మికపక్షం తరపున జాన్‌స్ట్రాచీ నాయకత్వాన వచ్చిన వ్యాపార ప్రతినిధివర్గం సభ్యులు మొన్న గాంధి సమాధిని దర్శించారు. శ్రీ స్ట్రాచీ సమాధిపై పుష్పగుచ్ఛం వుంచుతున్నప్పటి దృశ్యం.

క్రీడారంగం

హాకీ, మల్లవిద్యలలో మరింత శ్రద్ధాసక్తులతో తర్ఫీదు. కృషి

హైదరాబాద్‌లో శిక్షణయిచ్చిన ప్రముఖుల సూచనలు

హైదరాబాద్, మే 15: కుస్తీలోను, హాకీలోను యిక్కడ శిక్షణ తరగతులు ముగిసిన సందర్భంలో మల్లవిద్యాచార్యుడు శ్రీ కేశవప్రసాద్‌రాయ్, హాకీశిక్షకుడు శ్రీ ధ్యాన్‌చంద్ తమతమ క్రీడలలో భారత ఎదుర్కొంటున్న సమస్యలగురించి, వాటి తరణోపాయాలు గురించి విలేఖరుల గోష్ఠిలో వివరించారు.

పాటియాలాలోని జాతీయ క్రీడాసంస్థ శిక్షకుడు శ్రీ కేశవప్రసాద్‌రాయ్ "ఎథ్లెటిక్స్‌కు వెచ్చించిన మొత్తంలో సగం భారత మల్లవీరులపై వినియోగిస్తే ప్రపంచపోటీలలో భారత ప్రతినిధుల ప్రజ్ఞాప్రభావాలు ఇనుమడించగలవన్నారు.

క్రమపద్ధతులలో సాగే చతుర్వర్ష శిక్షణ పథకం అమలుపరచే పక్షంలో మన వస్తాదులు ప్రపంచ విజేతలు కాగలుగుతారన్నారు.

పాటియాలాలో మల్లవిద్యా ప్రధాన శిక్షకుడుగా వుంటున్న వర్ష్నియన్ ప్రముఖుడు హామీదీ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని శ్రీ రాయ్ ప్రస్తావించి మల్లవిద్యలో భారత్‌కు గొప్ప భవిష్యత్తు వున్నదన్నారు.

శ్రీ రాయ్ ఇక్కడ ఒక వెలలోజల పాటు 55 మంది వస్తాదులకు మల్లవిద్యలో ఉన్నత శిక్షణ నిచ్చివున్నారు.

మల్లవిద్యనట్లు నిర్లక్ష్యం వహిస్తున్నామ్నారంటూ విద్యావంతులను ఈ విద్య ఆకర్షించకపోవడం ఇందుకు కారణం కావచ్చునన్నారు.

పాఠశాలల్లోను, కళాశాలల్లోను మల్లవిద్యను నిర్బంధ విద్యాంశం చేయాలన్నారు.

ఇక్కడ శిక్షణపొందిన 55 మందిలో 40 మంది పాఠశాలలనుంచి, కళాశాలలనుంచి వచ్చినవారై వుండడం హర్షదాయకమని వాక్రుచ్చారు.

హాకీ ఆటగాళ్ళకు శిక్షణ నిచ్చిన మేజర్‌ధ్యాన్‌చంద్ విలేఖరులతో ముచ్చటిస్తూ హాకీ రంగంలో ఇప్పటి లోటుపాట్లను వెంటనే సవరించక పోతే మరి మూడు ప్రపంచ ఒలింపిక్స్‌వరకు అనగా—మరొక పుష్కరం వరకు భారత్ తిరిగి తన అద్వితీయస్థానం నందుకోలేదని హెచ్చరించారు.

ఇటీవలి భారత హాకీ జట్టులో సంఘీభావం, ఐక్యత, సమష్టి కృషి లోపిస్తున్నవన్నారు. వ్యక్తి ఆటకు ప్రాధాన్యానికి ప్రాధాన్యం వస్తున్నదికాని సమష్టిశక్తికి విలువ తగ్గుతున్నదన్నారు.

హాకీలో గెలుపొందడం లేదా తీవ్రశిక్షణ తర్ఫీదు అవసరమని పాకిస్తాన్ ఏడాదికి ఏ రెండు నెలలో తీవ్ర శిక్షణను పొందుతున్నారన్నారు. కొంచెం మొరటుగాను, శారీరక శక్తినంతా కేంద్రీకరించి ఆడడం (రాబస్ట్ స్టైల్) వారు అలవరచు కొన్నారని, టెక్నికల్‌గాకూడా వారి ఆట శ్రేష్ఠమని అన్నారు.

జకర్తా, రోమ్ పోటీలో పాకిస్తానీలకు సరిగజాలకు దగ్గరకు వెళ్ళడానికే భారతీయులు దడిసినట్లు విన్నానంటూ ధైర్యంలేనివారికి హాకీలో చోటులేదన్నారు. అలానే మంచి భారతటీము కావాలి-అంటే ప్రాంతీయ దృక్పథానికి అతీతులు కావాలన్నారు.

పాకిస్తాన్‌తర్వాత జర్మనీ, మలయా, కెన్యాలు హాకీలో విశేషాభివృద్ధి చూపుతున్నవని చెప్పారు.

భారత ఆటరాళ్ళలో తనకు డిఫెండర్‌లో ఒక్క పృథ్విపాల్‌సింగ్ శక్తిపైనే నమ్మకం వున్నదని, ఫార్వర్డ్‌లైనులో ఎవ్వరిపైనా తనకు నమ్మకం లేదని శ్రీ ధ్యాన్‌చంద్ నిర్మొహమాటంగా చెప్పివేశారు.

ఇరిక్డ తనవద్ద శిక్షణపొందిన వారిగురించి "హాకీ విజర్డ్" ప్రస్తావించి లక్ష్మీనారాయణ్ సెంటల్ ఫార్వర్డ్‌గాను, బలీస్ ఇన్‌సైడ్ లెఫ్ట్‌గాను పైకి రాగలరన్నారు.

దక్షిణభారత ఆటగాళ్ళు డ్రిబ్లింగ్ బాగానే వుంది కాని స్కోరింగ్‌శక్తి చాలినంతలేదన్నారు.

సభాల్కర్‌కు ఎనిమిది పాయింట్లు

చతురంగ పోటీలు

బొంబాయి, మే 15: ఐదవ జాతీయ చతురంగపోటీలలో విజయరాణి న్యూఢిలీ వెరిగే సరికి మహారాష్ట్రి ఆటగాడు ఎస్. ఏ. సభాల్కర్ ఎనిమిది పాయింట్లు సంపాదించి ముందడుగువేసివున్నారు.

మ్యూచిల ఫలిత ములిని (మొదటపేర్కొన్న వారు గెలుపొందినట్లు)

తొమ్మిదవ రౌండ్: సభాల్కర్: యుజి శ్రీ కె. శుక్లా: డి. ఏ. రంగారావు.
పదవరౌండ్:పి. తిలక్.
సభాల్కర్ మ్యాచి "డ్రా" అయినది.
ఎన్. ఎన్. దవే: హుస్సేన్ అలి
ఆర్. ఎన్. మదన్: ఎ. ఏ. అల్వి
కె. జె. పారెల్: ఏన్. ఆర్. ఎన్.

బ్రిటన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు

కార్మిక పక్షానికి మరికొన్ని విజయాలు

లండన్, మే 12 : స్థానిక కౌన్సిల్ ఎన్నికల్లో బ్రిటిష్‌కార్మిక ప్రతిపక్షానికి మరికొన్ని విజయాలు దక్కినట్లు తెలుస్తున్నది. నేటి ఉదయానికి కొన్ని ఎన్నికల ఫలితాలు తెలుపడ్డాయి.

నిన్నజరిగిన పోలింగ్‌లో మరో 9 స్థానిక కౌన్సిళ్ళ స్థానాలను గెలుచుకున్నట్లు నేటి ఉదయం కార్మికపక్ష కార్యస్థానం ప్రకటించింది.

లిబరల్‌పార్టీ లండన్ సమీపంలోని ఆర్పింగ్‌టన్ స్థానాన్ని నిలబెట్టుకున్నది. క్రింది దుమార్టిలో పార్లమెంటుకు ఇచటినుండి జరిగిన ఉపఎన్నికలో లిబరల్‌పార్టీ శ్రీ హెరాల్ట్ మాక్మిలన్ కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థిపై విజయం సాధించింది.

సీలేరునదీ తీరంలో సీతారాముల విగ్రహాలు

కటక్, మే 13 : సీలేరునది సమీపంలో జరుగుతున్న త్రవ్వకాలలో శివుడు, పార్వతి, దుర్గ విగ్రహాలు, పరశురాముని పాదుకు లభించడంతో, వీనికి చారిత్రకమైన ప్రాధాన్యం కలదని భావిస్తున్నారు. ఇవి లభించిన స్థలానికి కొన్ని వెయ్యిళ్లదూరంగా కొన్ని రోజుల క్రిందట రామాయణ, లక్ష్మణుడు, సీత విగ్రహాలు కూడా లభించాయి. ఈ విగ్రహాలన్నీ నల్లరాతి చెక్కడాలుగా వున్నాయి. ఇంతటి విగ్రహాలు భారత దేశంలో మరెక్కడా అభ్యంకాలేదంటున్నారు.

డా॥ జి. వి. కృష్ణారావుకు సన్మానము

గుడివాడ, మే 13 : ఆకాశవాణి అసిస్టెంట్ ప్రొడ్యూసర్ డా. జి. వి. కృష్ణారావుకు గత బుధవారం స్థానిక కవిరాజ చికిత్సాలయంలో శ్రీ ఎస్. వి. ఎస్. ప్రసాదరావు అధ్యక్షతన సన్మానము జరిగింది. సన్మానానికి సమాధానము చెబుతూ, కవులు, పండితులు ఎంత ప్రతిభావంతులైనా వారి కంటధ్వని రేడియోలో సరిపడని యెడల అట్టివారికి అవకాశము యిచ్చుట కష్టమని, 3 నెలలకు 15 కార్యక్రమాల కంటే ఎక్కువ వుండనందున అందరికి సరైన అవకాశ విప్పటం సాధ్యపడడం లేదని డా. కృష్ణారావు అన్నారు. డా. త్రిపురనేని వేంకటేశ్వరరావు, శ్రీ బి. వి. నరసింహారావుగార్లు ప్రసంగించారు.

ఇంజనీరింగ్ వైద్య పట్టభద్రులు

ఖాళీలలో సగంభాగం కొత్తవారికి రిజర్వేషన్

న్యూఢిల్లీ, మే 15 : తిరిగి మరొక ప్రకటన చేసేవరకు ఇంజనీరింగ్ మెడికల్‌సర్వీసుకు వచ్చే కొత్తవి ఉద్యోగాల ఖాళీలలో సగభాగాన్ని (1, 2-వ తరగతి ఉద్యోగాలు) డైరెక్టు రిక్రూట్‌మెంటు నిమిత్తం రిజర్వు చేయాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. ఇంజనీర్లు, డాక్టర్లుగా కొత్తగా తయారవుతున్నవారి అనుభవాలు తీర్చడానికే ఈ నిర్ణయం ఉద్దేశింపబడింది."

కశింకోట సమితి

అనకాపల్లి; మే 14: కశింకోట పంచాయతి సమితి క్రింది 45 పంచాయతీలు 1962—63 సంవత్సరానికి పన్నులు వూటికి నూరు పాళ్ళు వసూలుచేశాయి. ఫలితంగా కశింకోట సమితి ఆదర్శ సమితిగా పేరుగాంచింది. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, తదితర అధికారవర్గం వారి కృషిని ప్రజలభినందించారు. (స. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1.50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.]

శనివారం, మే 18

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 వస్తుతాంశం 7-20 సంగీత శిక్షణ 7-30 బృందగానం 7-45 దేశభక్తి పాటలు (హిందీ) 8-15 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకు 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 లలిత్ సంగీత్ 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందము 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ 6-05 ప్రాం. వా. 6-20 సరస్ 7-15 ఖన్వాలి 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 బి వలె 7-45 అభిజ్ఞుల అభిప్రాయం 8-00 పంచాయితీ రోజ్ ఔర్ అవామి (ఉర్దూ) త్రసంగం 8-10 విరామ సంగీతం 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 విరామ సంగీతము 8-45 పరిచయచిత్రం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11-05 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
(39.42 మీటర్లు.)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-0 ఎ వలె 9-0 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ఎ వలె 2-0 వాతావరణ సూచన ఎస్. ఎస్. శ్రీనివాస్ : వేణువు 2-30 ప్రసార సమాప్తి.

3-30 ఎ వలె 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థులకు రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే) 7-45 ఎ వలె 8-00 లయ విన్యాసం : 8-15 ఎ వలె 9-15 భారత దేశం చైనాభూతం 9-30 ఎ వలె 11-05 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి 7-15 నేటివిశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము 8-15 దేశభక్తి గేయాలు 8-30 ఎస్, ఆర్. జానకి రామన్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండిరిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమం 1-30 భారతదేశం చైనా భూతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన 3 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం.వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 చైనా-భారత సరిహద్దు: తూర్పుభాగం ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 సాంస్కృతిక సదస్సు8-00 ఫిల్మ్‌సంగీతం 8-15 ఉభయకుశలోపరి-శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-30 రేడియో వా. (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-45 హైదరాబాద్ వలె 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారత దేశం: చైనా భూతం, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11-05 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది పౌడల్‌గళి 7-00 ఆరుగో వాక్కు: మత గ్రంథపఠనం 7-05 వాద్యసంగీతం 7-10 నేటికార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 తెయిది కురిప్పగల్ 7-35 కె.ఆర్. మీనాక్షినుండరం 8-00 కురుగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥1-00 కదంబం 1-30గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన గీతనుంబరి 2-00 త. వా. 2-10 వాద్య గోష్ఠి 2-25 ఎన్. నరసింహులు 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఆర్. ఎస్. లోకయ్య :క్లారినెట్ 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 టి. వి, రత్నం, టి.కె.రామచంద్రన్; వయొలిన్ 8-30 రేడియో న్యూస్ రిలే 8-40 వాద్యగోష్ఠి 9-00 టి.కె.రంగారావు 9-15 మధుర సంగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాసు ఎ వలె 7-15 సుప్రభాతం 7-30 మద్రాస్ ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90మీ.)

మ॥ 1-00 ఎ వలె 1-40 గీతమంజరి 2-00 ప్రసార సమాప్తి.

3-00 పిల్లలకు 3-40 ముత్తుక్కుయిల్ పిల్లలకు 4-30 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 ఆర్.ఎస్ లోకయ్య: క్లారినెట్ 7-15 సంగీతరూపాలు 7-30 నాటకం (తమిళం) 8-30 కె. ఆర్ మీనాక్షి సుందరం 8-55 నేటి విషయము 9-15 భారతదేశం-చైనాభూతం 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 పాశ్చాత్య సంగీతం 11-05 జనగణమన ప్రసారసమాప్తి.

"నిరక్షరాస్యత నిర్మూలన నైతికవిలువల పునరుద్ధరణ"

ప్రస్తుత కర్తవ్యమని కేంద్రఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఉద్ఘాటన: యానాం ప్రీ ఎక్స్‌పెన్షన్ బ్లాక్‌కు ప్రారంభం

యానాం, మే 14 : నిరక్షరాస్యతను నిర్మూలించి నైతిక విలువలను పునరుద్ధరించడమే ప్రస్తుత కర్తవ్యం. అని కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి గత శుక్రవారం యానాం పూర్వ విస్తరణ బ్లాక్‌కుకు ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు పుదుచ్చేరి చీఫ్ కమీషనర్ శ్రీ ఎస్. కె. దత్ అధ్యక్షత వహించారు.

యానాం బ్లాక్‌కు రు. 4 లక్షలు మంజూరై యున్నదని చెల్లడిస్తూ, శ్రీ బి. ఎస్. మూర్తి ఇంకా ఇలా అన్నారు: "భారతీయులలో విభేదాలకు కారణమవి వెనుకబడిన తనమే. పథకాల అమలుకు డబ్బు ప్రధానం కాదు. ప్రజలలో మార్పు ప్రధానం ప్రతి వ్యక్తి తన కాళ్లపై తాను నిలబడాలని, అన్ని సమస్యలు సమష్టిగా పరిష్కరించుకోవాలని, గ్రామాభ్యుదయానికి ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలనేవి సమాజాభివృద్ధి పథకంలో ఇమిడివున్న మూలాలు దక్షిణాది రాష్ట్రాలకు యానాం బ్లాక్‌ను ఆదర్శంగా తయారు చేయాలని కోరుతున్నాను.

శ్రీయుతులు షణ్ముగం, ఎస్. కె. దత్ కామిసెట్టి, వరప్రసాద్‌రావు నాయుడు తోట రామస్వామి (తూ. గో. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు) డా. రామ్ కె. వేపా (తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు) గార్లు కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి కృషిని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

యానాం పురపాలక సంఘంవారు మంత్రి శ్రీ

కాశ్మీర్ పై అంతర్జాతీయ ఆధిపత్యానికి భారత్ విముఖత

నిర్యుద్ధసంధి సంభవంకాదని పాక్ వాదన: న్యూఢిల్లీ చర్చలలో ప్రతిష్టంభన: భుట్టో తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, మే 15:

భారత్ - పాకిస్తాన్‌లు నిర్యుద్ధ ఒడంబడిక చేసుకోవాలనే భారత్ ప్రతిపాదన, కాశ్మీర్‌లోయను అంతర్జాతీయ ఆధిపత్యంలో వుంచాలనే పాకిస్తాన్ ప్రతిపాదన నేడిక్కడ ఉభయ దేశాల మంత్రుల ఆరవవిడత సమావేశంలో చర్చించారు.

కాశ్మీర్‌లోయను కొంతకాలం పాటు అంతర్జాతీయ అధీనంలో వుంచి, తదనంతరం ప్రజాభీష్టం బట్టి అంతిమ నిర్ణయం చెయ్యడం తమకు ఆమోదకరంకాదని పాకిస్తాన్‌కు భారత్ స్పష్టంచేసి వేసిందని తెలుస్తున్నది

పాక్ ప్రతినిధివర్గం వాయకుడు, విదేశాంగ మంత్రి శ్రీ ఏ భుట్టో గురువారం సాయంకాలం విమానంలో లాహోర్‌కు తిరిగి వెళ్లిపోతున్నారు. ఆయన ప్రయాణాన్ని న్యూఢిల్లీ చర్చల పర్యవసానానికి సంబంధం లేదని, పాకిస్తాన్ సుప్రీంకోర్టు యిచ్చిన ఒకానొక తీర్పు మూలంగా రాజకీయ సంక్షోభం వచ్చిప్రమాదం వున్నందున ఆయన వెళ్లిపోతున్నారని స్పష్టంగా తెలియవచ్చింది.

కాశ్మీర్‌లో పై అంతర్జాతీయ ఆధిపత్యం విషయమై ప్రతిపాదనను శ్రీభుట్టో నేటి సమావేశంలో తిరిగి ప్రస్తావించారు. క్రితం పారి కరాచీలో చర్చలు జరిగినప్పుడు ఈ ప్రతిపాదన చెయ్యబడిన విషయం పాఠకులకు విదితమే.

కాశ్మీర్‌పై చర్చలలో భారతీయుమిషం పాల్గొనడం విషయమై నేడు చర్చించబడలేదని శ్రీ భుట్టో విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

మరికొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ కాశ్మీర్ సమస్య మంచి చెడ్డలుగురించి యింగ చర్చిస్తూ వున్నామన్నారు.

నేటికి చర్చలు పూర్తిఅయ్యేటప్పటికి ఏదన విడత సమావేశం జరుగుతుందా? లేక వేరే ఒకరూ లో చర్చలు కొనసాగునా లేదా? అన్నివిషయాలు ఇదమిద్ధంగా తెలలేదు.

శ్రీ భుట్టో పాకిస్తాన్‌కు గురువారంనాడే బయలుదేరి వెళ్ళదలచడం కొంత విషమ పరిస్థితినే కలుగజేసింది. అయితే శ్రీ భుట్టో భారత ప్రతినిధివర్గం వాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్‌కు తన ప్రయాణ కారణాలను వివరించారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల పాకిస్తాన్ పార్లమెంటునుంచి కొందరు మంత్రులను స్థానభ్రష్టత జరుగనున్నందువల్ల రాజకీయ సంక్షోభంవంటిది వచ్చివ్రేలుతున్నదని, పరిస్థితి ఎదుర్కొనేందుకై రావల్పిండిలో ఉన్నత స్థాయి చర్చలు అవసరమని యెంచబడిందని, అందుకోసమే తాను స్వదేశానికి తిరిగి వెడుతున్నానని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పువల్ల దెబ్బతిన్న మంత్రులలో శ్రీ భుట్టో ఒకరు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం నేడు అంతా హడావుడిగా పనిసాగించుకు పోయి ది. తమ వాదానికి అనుగుణంగా పరిస్థితులు ఏమీ మారకపోవచే అభిప్రాయం కలుగజేయడమే వీరి ఆశయమై వుంటుందను కొంటున్నారు.

కాశ్మీర్‌లోయలో భారత్-పాకిస్తాన్ సమష్టి ప్రభుత్వం వుండాలనికూడా పాకిస్తాన్ భావించడంలేదు. ముందు భారతసైన్యం అచ్చట నుంచి వైదొలగాలని, అనంతరం తొలివర్గాగా ఒక విధమైన అంతర్జాతీయ అధిపత్యం వెలకొల్పాలని, ఆరునెలలు మొదలు సత్వరంలోగా జనాభాక్ష్య సేకరణ (ప్లెబిసైట్) జరపాలని పాకిస్తాన్ వాదించింది,

ఏరూపలోలయినా, కాశ్మీర్‌లో ఎచ్చటైనా, ప్లెబిసైట్‌కు భారత్ అంగీకరించబోదని భారత ప్రతినిధివర్గం ఈ పరికే విశదపరిచింది. ఇప్పుడు పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది

భారత్ శాంతిలక్ష్యాను పునరుద్ఘాటించేదుకై "నిర్యుద్ధ ప్రకటన"ను ఉభయులు చెయ్యాలని సర్దార్ స్వరణ్ సింగ్ నేడు ప్రతిపాదించారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి సాయుధ సంఘర్షణ మార్గంకాదని భారత్‌ను, సమస్త ప్రపంచాన్ని పాకిస్తాన్ ఇప్పుడు నమ్మించవలసి వున్నది.

కాశ్మీర్ సమస్య తేలేవరకు నిర్యుద్ధ ఒడంబడికను పాకిస్తాన్ అంగీకరించదనే పాత వాదనే భుట్టో నేడుకూడ తిరిగి పాడినారు.

ప్రతిష్టంభనపై ఊహాగానం

న్యూఢిల్లీ, మే 15: గత అనుభవాన్ని పురస్కరించుకొని, నేటి చర్చల స్థితి, పాకిస్తాన్ వైఖరి గమనించినట్లయితే భారత్-పాకిస్తాన్ చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడిందని, దీనికి ముందుకు సాగలేదని విశ్వసనీయవర్గాలు పేర్కొంటున్నవి.

ఏదో మహేంద్రజాలంవంటిది జరిగితేనే పరిస్థితి మతిమెత్తకై అవుతుందని, పాకిస్తాన్ ప్రభుత్వవైఖరి ప్రదర్శిస్తూ వున్నదని అభిజ్ఞవర్గాలు అంటున్నవి.

ఏదవిడత చర్చలు జరిగే అశాభావాన్ని వీరు వ్యక్తంచెయ్యడంలేదు.

శ్రీ భుట్టో మే 18 వరకు యిక్కడ వుండవలసింది. లేదే వెళ్లిపోతున్నాడు. రాబోయేరోజులు జరుగవలసిన చర్చలు రెండు లేదా మూడు రోజుల్లోనే పూర్తి అవుతున్నవి.

కొత్త ప్రతిపాదన ఏదీ చర్చకు రాలేదని శ్రీ భుట్టో విన్న సాయంకాలం విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

సర్దార్ స్వరణ్ సింగ్ విలేకరులతో ముచ్చటిస్తూ మధ్యవర్తిత్వం సమస్యకాని, తృతీయ పక్షం చేరడం విషయమై కాని నేడు చర్చించబడలేదన్నారు.

భారత్‌లో అమెరికా రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రెయిత్ నేటిరాత్రి శ్రీ భుట్టోను కలుసుకొన్నారు.

పరిష్కారానికి కృషి నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మే 16: ఆసియా వార్తా సంస్థల ప్రతినిధులు భారత ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని కాశ్మీర్ సమస్యను మధ్యవర్తి పరిష్కారానికి పెట్టడం విషయమై ప్రశ్నించారు.

వక్రకు పరిష్కారానికి అన్నిమార్గాల ద్వారా ప్రయత్నించడం తమ అభిమతమై వున్నదని, అంగీకారయోగ్యుడైన వ్యక్తి తన పలుకుబడి వినియోగించి సమస్యను పరిష్కరించ యత్నించిన తాము ఆంగీకరించగలమని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు. అయితే తుదకు పరిష్కారమవేది భారత్ పాకిస్తాన్ దేశాలు రెండింటిమధ్యనే జరుగవలెనన్నారు.

స్వరణ్ సింగ్ విందు

భారత ప్రతినిధివర్గం వాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ పాకిస్తాన్ ప్రతినిధివర్గం గౌరవార్థం నేడు విందు చేశారు.

కోహినూరు ఫ్యాక్టరీ కేసు కొట్టివేత

హైదరాబాదు, మే 15: జూలై 20, 1959 న యజమానులు, ఫ్యాక్టరీ కార్మికుల మధ్య కుదిరిన వప్పందానుసారం 1861-62 సంవత్సరానికి తరుకు బోనస్ రావాలంటూ కోహినూరు గాజుఫ్యాక్టరీ కార్మికులు పెట్టిన కేసును హైదరాబాదు శ్రామికకోర్టు వ్యయ భూర్తి కొట్టివేశారు. ఇందులో ఎవరి ఖర్చులను వారే భరించాలని కూడా వారు తీర్పు నిచ్చారు.

1959, 1960, 1961, 1962 సంవత్సరాలకు బోనస్ చెల్లించవలసినట్లుగా కార్మికులు వప్పందానికి అర్థంతీస్తున్నారని కాని వప్పందం షరతులలో అవిధంగా ఏమీలేదని కోర్టు తెల్పింది.

పొగాకు కొనుగోలుకు అమెరికా అనుమతి

వాషింగ్టన్, మే 15: పి ఎల్. 480 వప్పందం క్రింద భారత్ అమెరికన్ వ్యాపారులనుండి 25 లక్షల డాలర్ల ఖరీదైన పొగాకును కొనటానికి అనుమతిస్తూ నేడు అమెరికా వ్యవసాయశాఖ ప్రకటించింది.

దీనితో భారత్ 1100 మెట్రిక్ టన్నుల పొగాకును లేక పొగాకు సరకులను కొనుక్కోవచ్చును. మే 21. డిశంబరు 31 తేదీల మధ్య అమెరికా వాటిని నౌకల ద్వారా రవాణా చేయవచ్చును.

సమితి అధ్వర్యాన ప్రత్యామ్నాయ సంస్థ

భారత్ వైఖరికి సమర్థన

లండన్, మే 14: అంతర్జాతీయ వాణిజ్య సుంకాల ఒడంబడిక ("గాట్")కు మారుగా వేరొకసంస్థను ఐక్యరాజ్యసమితి అధ్వర్యాన నెలకొల్పేందుకు ఆసియా ఆఫ్రికారాజ్యాలు ఆలోచిస్తున్నట్లు కామన్‌వెల్త్ వాణిజ్య మంత్రుల మహాసభలో నేడు వెల్లడించబడింది.

అభివృద్ధి చెందుతున్న దేశాలను ఇంతవరకు "గాట్" ఇవ్వలేకపోయిన రక్షణలను జెనీవా మహాసభ ఈ వారంలో ఇవ్వ నిర్ణయించని పక్షంలో సమితిని రంగంలోకి దింపతామని నిర్ణయించుకొన్నట్లు ఆసియా ఆఫ్రికారాజ్యాల ప్రతినిధులు అన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాణిజ్య రక్షణ యిచ్చేందుకై సూత్రాలు మున్నగునవి నిర్ణయించేందుకు ఒక యంత్రాంగాన్నినిర్మాటు చెయ్యవలసిందని "గాట్"ను కోరవలెనని భారత ప్రతినిధి శ్రీ మహాజాభాయ్‌షా సూచించారు. ఆఫ్రికా ప్రతినిధులు దీనిని బలపరిచారు. పాకిస్తాన్‌కూడా భారత్ వైఖరిని సమర్థించింది. శ్రీ కెనెడి తలపెట్టిన కార్యక్రమాన్ని శ్రీ షా ప్రశంసించారు.

ప్రపంచవాణిజ్యవిస్తరణకు సప్తసూత్రపథకం తయారీ

కెనెడీకి తోడ్పాటుకు కామన్‌వెల్త్ నిర్ణయం: గాట్‌కు ప్రత్యామ్నాయసంస్థ నెలకొల్పే యత్నం

జెనీవా, మే 15: వాణిజ్య విస్తరణకు, అభివృద్ధి చెందుతున్న 21 రాజ్యాలు ఏడు సూత్ర తీర్మానం ముసాయిదాను తయారుచేసినవి. రేపు ఇక్కడ ప్రారంభంకానున్న వాణిజ్యసుంకాల ఒడంబడిక రాజ్యాలమహాసభకు హాజరుకాగల మంత్రులకు ఈ ముసాయిదాను అందజేస్తారు.

ముసాయిదా అంశాలివి:

(1) కొత్తసుంకాలు విధించడం, సుంకాలు పెంచలేకుండా చెయ్యడం అనే తరహాలోనూ వుండరాదు.

(2) సుంకపు పరిమాణాలపై నిర్ణయాలు తొలగించాలి. వీటివల్ల తక్కువ అభివృద్ధి చెందుతున్న దేశాలు దెబ్బతింటున్నవి.

(3) ఉన్నదేశాలలో తయారైన వస్తువులు పారిశ్రామికదేశాలు స్వీకరించాలి.

(4) తక్కువగా అభివృద్ధిచెందిన దేశాలు ముడి పదార్థాలపై కస్టమ్స్ సుంకాలు తొలగించాలి.

(5) అంతగా అభివృద్ధిచెందని దేశాలకు అనుకూలమైన ఉత్పత్తి వస్తువులపై కొంతమాత్రమే తయారైన వస్తువులపై సుంకాల నిర్ణయాలు మారే విధంగా సాగనికి తగ్గించాలి.

(6) అంతగా అభివృద్ధిచెందని దేశాల వస్తువులపై స్థానికపన్నులు క్రమశః తగ్గించాలి. 1965 డిసెంబర్ 31 న తేదీకి పూర్తిగా రద్దుచెయ్యాలి.

(7) ఏటా వివిధరాజ్యాలమధ్య వాణిజ్య సంప్రతింపులు జరగాలి.

కెనెడీతో చర్చలలో ప్రముఖ పాత్ర కామన్‌వెల్తు రాజ్యాల సమష్టి ప్రకటన

లండన్, మే 15: వాణిజ్య సుంకాల తగ్గింపునకై కెనెడీ జరుపనున్న సంప్రతింపులలో నిర్మాణాత్మకమైన పాత్ర నిర్వహించేందుకు తమ ప్రభుత్వాలు కృతనిశ్చయమైనట్లు 16 కామన్‌వెల్త్ రాజ్యాల వాణిజ్య మంత్రులు సమష్టిగా నిన్న నిక్కడ ఒక ప్రకటన చేశారు.

గురువారంనాడు జెనీవాలో ప్రారంభం కానున్న అంతర్జాతీయ వాణిజ్య సుంకాల ఒడంబడిక రాజ్యాల మహాసభకు నాందిగా రెండురోజులపాటు యిక్కడ వీరు సంప్రతింపులు జరిపి, పై సమష్టి ప్రకటన చేశారు.

కెనెడీ జరుపగల చర్చలకు జెనీవా మహాసభ విధానాలు, ఇతర ప్రతిపాదికలు తయారు చేస్తుంది.

ప్రపంచ వాణిజ్యాన్ని విస్తరింపజేయవలసిన అవశ్యకతను, అన్ని కామన్‌వెల్త్ రాజ్యాలకు ఇది ముఖ్యమని మంత్రులు భావించినట్లు సమష్టి ప్రకటన విశదం చేసింది.

కెన్యా ఆఫ్రికానేషనల్ యూనియన్‌కువెంచిన రెండువర్గాల గలాటాలో విషంపూసినబాణాలు, కత్తులు, బాకులు, బల్లెములు పరస్పరం జాలిపిరూ బెదిరించుకున్నట్టు కనుండోవార్త. పోలీసులు వెంటనే జోక్యం కలిగించుకొని బాష్పవాయువు ప్రయోగించేసి వారిని చెల్లాచెదురు చేశారు.

క్రొత్తలకు తలయొగ్గి ప్రాత పంథాలు మారును

మన దేశ ప్రజలలో పెక్కుమంది ధనాన్ని స్వర్ణాలంకారాల రూపంలో దాచు పద్ధతి ఒక కాలము నాటిది. ఆ గతించిన రోజులలో ఇప్పటివలె బ్యాంకు సౌకర్యములు విస్తరించి యుండలేదు, మరియు అప్పటిలో బ్యాంకులను ఉపయోగించినవారు వర్తకులు, పారిశ్రామికులు వడ్డీ వ్యాపారులు, ధనికులును మాత్రమే. అప్పటినుండియు బ్యాంకు పద్ధతులు విరివిగా విస్తరించినవి. ఆ విస్తరణలో బ్యాంకు వాడుక సంఘములోని ప్రతి వర్గమువారికిని అందవచినది. మీ ఆర్థికాంబు చిన్నదైననూ, గొప్పదైననూ ఎల్లప్పుడూ మీకు సహాయకారిగా దగ్గరలోనే మా బ్యాంకు గలదు.

దయచేసి మా బ్యాంకు శాఖకు విచ్చేసి పొదుపు రీత్యా బ్యాంకు రీత్యా మీకు గల ఏ సమస్యనైననూ తీర్చుకొనండి. అన్నివిధాల మీకు సుస్వాగత మిచ్చి సహకరించు అధికారిని మీరు కనుగొనగలరు.

ఇండియన్ బ్యాంక్ లి. (స్థాపితం 1907)

రిజిస్టర్డ్ ఆఫీసు: ఇండియన్ చేంబర్ బిల్డింగ్స్ ఎస్ప్లనేడ్, మద్రాసు-1.

ఎ. ఎస్. సుందరం, పెత్రబర్.

తటస్థవిధానంలో భారత ఆఫ్గనిస్తాన్ దేశాల విశ్వాసం

డా॥ రాధాకృష్ణన్, జహీర్‌షాల సమష్టి ప్రకటన: స్నేహానుబంధాల అభివృద్ధికి ఆకాంక్ష

న్యూఢిల్లీ, మే 14:

సైనికకూటములలో చేరరాదన్న తమదేశాల విధానాన్ని, సమితి సూత్రావళిలోనూ, బాండుంగ్, బెల్‌గ్రేడ్ మహాసభల సిద్ధాంతాలలోనూ తమకుగల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్, ఆఫ్గనిస్తాన్ రాజు శ్రీ మహమ్మద్ జహీర్‌షా సమష్టిగా ఒకప్రకటన చేశారు.

వివిధ రాజ్యాలు పరస్పరం అర్థం చేసుకోగలిగేందుకు ప్రపంచశాంతికి ఈ విధానం ఆవశ్యకతనుగా ప్రయోజనం కలుగుతుందని కూడా వారు భావించారు. ఆఫ్గనిస్తాన్‌లో డా. రాధాకృష్ణన్ ప్రారంభించిన ఐదురోజుల పర్యటన అంతంలో ఈ సమష్టి ప్రకటన వెలువడింది.

ప్రస్తుతం కొనసాగుతున్న ఆయుధాలపోటీ పట్ల అత్యంత్ర పాటనపరీక్షణ విషేధానికీ, సార్వత్రిక నిరాయుధీకరణకు ఇంతవరకు ఒప్పందం కుదరకపోవటంపట్ల, ఉభయదేశాల అధినేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతికి మానవాళి భద్రతకు తీవ్రమైన ఈ సమస్యలు త్వరలోనే పరిష్కారం కాగలన్న ఆశాభావం ప్రకటించారు.

భారత-ఆఫ్గనిస్తాన్‌దేశాల సంబంధాలు సంతృప్తికరంగా అభివృద్ధి చెందుతున్నందుకు డా॥ రాధాకృష్ణన్, రాజు జహీర్‌షా ఆనందం వెల్లడించారు. ఈ సంబంధాలను మరింత బలపరచుకోవాలనీ, ఆర్థిక,విజ్ఞానశాస్త్ర సాంస్కృతిక రంగాలలో పరస్పర సహకారం అభివృద్ధి చెందాలనీ తమకుగల అభిలాషను వారు పునరుద్ఘాటించారు.

తమ దేశాల మైత్రిని పటిష్టం చేసుకొనడానికి ఉభయరాజ్యాల నాయకులమధ్య ప్రత్యక్ష సంబంధాలు ప్రయోజనకరం కాగలవని రాజ్యాధినేత లిరువురు విశ్వసిస్తున్నారనీ, అట్టి సంబంధాలు ఇకమీదట కూడా కొనసాగగలవని ఆశిస్తున్నారనీ సమష్టి ప్రకటన తెల్పుతోంది.

గతంలో వలస పరిపాలనక్రిందఉండి ఇప్పుడు స్వాతంత్ర్యం సముపార్జించుకున్న పెక్కుదేశాలపట్ల వారుకలిరువురు హర్షం వెలిబుచ్చారు. స్వాతంత్ర్యంకోసం ఇంకా పోరాటం కొనసాగిస్తున్న రాజ్యాలను పూర్తిగా బలపరుస్తున్నట్లు పునరుద్ఘాటించారు.

రాష్ట్రపతికి కాంధహార్ ప్రజల ఘన స్వాగతం

కాంధహార్, మే 15: రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ చిరస్మరణీయమైన ఈ నగరానికి నేడు సాయంత్రం వచ్చారు. వేలాది ప్రజలు వీధులలో బారులుతీరి నిల్చుని ఆయనకు స్వాగతం చెప్పారు.

అంతకుముందు కాంధహార్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డా॥ రాధాకృష్ణన్‌కు గవర్నర్ మహమ్మద్ సదీఖ్ స్వాగతం చెబుతూ, "వారు మనకు మిత్ర రాజ్యమైన భారతదేశం మహానాయకులు, మన మహారాజుకు వీరి పాత్రులైన అతిథి" అని పరిచయం చేశారు.

డా॥ రాధాకృష్ణన్ తమకు చూపించిన స్వాగతానికి కృతజ్ఞత వెల్లడిస్తూ, కాబూల్‌లో ఉన్న ఈ నాలుగు రోజులలోనూ భారత ప్రజానీకంపట్ల, ఆఫ్గనిస్తాన్ ప్రజలకుకల అవ్యాజానురాగాన్ని, మైత్రిని ఆకళింపు చేసుకోగలిగామన్నారు. తమ ఈ అభిప్రాయం కాంధహార్‌లో మరింత బలపడగలదనటంలో సందేహంలేదనీ, కాంధహార్ కాబూల్ నగరాలకు భారతదేశంతో పలురకాల సంబంధాలు కలవని తెల్పారు.

రాష్ట్రపతి సైనిక వందనం స్వీకరించారు.

డా॥ రాధాకృష్ణన్ రేపు ఎక్కడనుంచి బయలుదేరి టెహరాన్ వెడుతున్నారు ఆరాన్‌లో వారు ఆరు రోజులపాటు పర్యటిస్తారు.



పొలాలమీద మీకు అధిక లాభం కావాలా?

అయితే మీకు కావలసిన ట్రాక్టర్ ఇదిగో — మాసీ-ఫెర్గూసన్ 1035!

నేడు ప్రపంచంలో ఇతర కంపెనీల ట్రాక్టర్లకన్న మాసీ-ఫెర్గూసన్ ట్రాక్టర్లు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇండియాలో అమ్ముడయ్యే ప్రతి రెండు ట్రాక్టర్లలో ఒకటి మాసీ-ఫెర్గూసన్ 1035. ఇది ఫెర్గూసన్ డెప్త్ కంట్రోల్ విధానంలో సమగ్రమైనది.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మాసీ-ఫెర్గూసన్ సంస్థ సహకారంతో ట్రాక్టర్స్ అండ్ ఫారమ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ వారిచే ఇండియాలో మద్రాసు నూతన ఫ్యాక్టరీలో నేడు మాసీ-ఫెర్గూసన్ 1035 ట్రాక్టరు తయారౌతుంది.

ఇతర వివరాలకు నేడే మాకు వ్రాయండి:

మెయిన్ ఏజంట్స్:
టి. వి. సుంద్రం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మదురై
బ్రాంచీలు: తిరుచిరాపల్లి - పుదుక్కోట్టై - తిరువన్నేలి - సేలం
సుందరమ్స్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - పీకింద్రాబాదు

MASSEY-FERGUSON

TVS

ఒక రాత్రిలో ఇదివరకు మీరెప్పుడు చూచియెరుగని మహోజ్వల కార్యక్రమం!

అత్యద్భుతమైన ఈ వినోద ప్రదర్శనములలో తెలుగు ఫిలిం ప్రముఖ తారలందరూ పాల్గొంటున్నారు.

హైదరాబాదులో (ఫతే మైదాన్) 17-5-63
కర్నూలులో (కాళిరెడ్డి వెంకటరెడ్డి స్త్రీల కళాశాల) 18-5-63
రాత్రి 7 గం.కు ప్రారంభం

కార్యక్రమంలో దిగువ అయిటములు కలవు.

పరిచయము: ఎన్. టి. రామారావు

'దేశంకోసం'
రచన: శ్రీ పింగళి నాగేంద్రరావు
తారాగణం:
వీ. నాగేశ్వరరావు, ఎస్. జానకి, కృష్ణకుమారి, సూర్యకాంతం, ఎం. లింగమూర్తి, టి. వి. రమణారెడ్డి, మిక్కిలినేని.

'అజ్ఞాత వీరులు'
రచన: శ్రీ పాలగుమ్మి పద్మరాజు
తారాగణం: ఎన్. వి. రంగారావు, సావిత్రి, కన్నాంబ, కె. జగ్గయ్య.

'రక్త-తర్పణం'
రచన: శ్రీ కె. జగ్గయ్య
తారాగణం: కె. జగ్గయ్య, జమున, గుమ్మడి, లక్ష్మీరాజ్యం, పద్మనాభం.

'దొంగాటకం' (నాటిక)
తారాగణం: రేలంగి, గిరిజ, పేకేటి.

'దేశభక్తి' (నాటిక)
తారాగణం: కాంతారావు, రాజనాల, సత్యనారాయణ.

నృత్యం: రాజసులోచన ★ మాజిక్ ప్రదర్శనం: టి. వి. రమణారెడ్డి
పాటలు: ఘంటసాల, కే. రఘురామయ్య

ఈ ప్రదర్శనములలో వసూలైనసొమ్ము జాతీయ రక్షణనిధికి సమర్పింపబడును.

హైదరాబాద్ ప్రదర్శనమునకు ప్రవేశం రేట్లు, రు. 100, రు. 25, రు. 10, రు. 5, రు. 3.

టిక్కెట్ల ఖరీదుకు 10 రెట్లు విలువగల జాతీయ రక్షణ సర్టిఫికెట్లు 1-5-63 తరువాత పోష్టాఫీసునుంచి కొనువారు ఆయా టిక్కెట్లను ఉచితముగా పొందవచ్చును.

హైద్రాబాద్, ఫతేమైదాన్‌లో పోస్టల్ అధికారులచే నెలకొల్పబడిన స్పెషల్ కౌంటరులో డిఫెన్సుసర్టిఫికెట్లనుకొనవచ్చును.

టిక్కెట్లు ఫతేమైదాన్‌లోని ఫెస్టివల్ ఆఫీసులో లభించును. టెలిఫోన్ నెం. 35468.

ఉత్సవములు ఏర్పాటు చేసినవారు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ పీపుల్సు డిఫెన్సు కమిటీ.

తిథుల పంచాంగం

శ్రీశోభకృన్నామసం॥ వైశాఖ బ॥ అష్టమి
1963 సం॥ మే 17 శుక్రవారం
శు॥ అష్టమి ఉ 6-33; నవమి
తె. 4-55. శతభిషం రా. 3-14.
వర్జ్యం ప. 11-0 ల 12-33 కు.
దుర్ముహూర్తం దశమి మే 18 శనివారం
శు॥ దశమి రా. 2-38 పూ॥ భా.
రా. 1 46 వర్జ్యం ప. 9-14 ల
10 44 కు.

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొనరించిన
పరవర యుత్రియము తన మనంబునకగు దా
ఓరులకు నవి సేయుటునికి
పరాయణము పరమధర్మవభముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీశోభకృన్నామసం॥ వైశాఖ బ॥ అష్టమి
శుక్రవారం

ఆఫ్ఘన్-భారత్ మైత్రి

ఆఫ్ఘనిస్తాన్‌లో రాష్ట్రపతి పర్యటన పూర్తి అయింది; అక్కడ కాబూల్‌లో నేమి, కాందహార్‌లోనేమి వారికి ప్రజలు ప్రజానాయకులు ఇచ్చిన స్వాగతాన్ని, చేసిన మర్యాదలను చూస్తే ఉభయ దేశాల మధ్య స్నేహానుబంధం ఎంత దృఢంగా వున్నదో వ్యక్తం అవుతుంది. ఇదో మైన పరస్పర స్నేహభావం ఉభయులసమష్టి ప్రకటనలోకూడా విశదమవుతున్నది. ఉభయదేశాల విధానాలు ఒకటి కావడం, ఉభయదేశాలు ఎదుర్కొంటున్న సమస్యలుకూడా ఒకటి కావడం ఇందుకు కారణమై ఉంటుందన డంలో సందేహం లేదు. పాకిస్తాన్‌తో మనకు వున్నట్లే ఆఫ్ఘనిస్తాన్‌కు కూడా తేల్చుకోవలసిన సమస్యలు కొన్నివున్నాయి; చైనాతో మనకు మల్లేనే ఆఫ్ఘనిస్తాన్‌కు కూడా సరిహద్దుల విషయంలో వివాదం వుంది.

ఈ వివాదాన్ని గురించిఉభయ దేశాధిపతుల సమష్టి ప్రకటనలో ఈ విషయాన్ని పేర్కొనలేదు; కాని బాండుంగ్ సిద్ధాంతాలు మొదలైన వాటి ప్రస్తక్తి వున్నందువల్ల పరోక్షంగా ఆ వ్యవహారం ప్రస్తక్తి ఇందులో వున్నట్లే భావించవలసివుంటుంది. అన్ని సమస్యలను ఆసూత్రాలనుబట్టి, సమిలి ధర్మాలనుబట్టి శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలన్నదే ఆమాటల తాత్పర్యం. అయితే ఇక్కడ ఒకసంగతి ఆలోచించవలసివున్నది. చైనాతో భారతదేశం సరిహద్దు తగాదాను ఈ సూత్రాలనుబట్టి పరిష్కరించుకోడానికి చైనా ఆదినుంచీ అయిష్టం చూపుతూనే వచ్చింది. అంతేగాక దండయాత్రకు కూడా దిగింది; కొలంబో ప్రతిపాదనలను ఆమోదించ లేదు సరికదా ఆ మోదించడానికి అయిష్టాన్నికూడా ప్రకటిస్తున్నది. ప్రపంచంలో ఇట్టి దేశాలతో బాండుంగ్ సూత్రాలతో, సమితి ధర్మాలతో వ్యవహరించడం సాధ్యంకాదని ఇటీవల చరిత్రవల్ల తేలిపోయింది. అందువల్ల ఈ ప్రకటనలో దురాక్రమణకు సంబంధించిన ఖండన కూడా వుండివుంటే ఎంతో బాగుండేది.

అది అందులో లేదు సరికదా ఆఫ్ఘన్ రాజు శ్రీ జాహిర్ షా ఒక సందర్భంలో "సౌహార్దం" అన్నది వుంటే భారత-చైనా సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కారం అవుతుంది అని అన్నారు. ఈ "సౌహార్దం" అంటే ఏమిటి? అది లేనిది ఎక్కడ? ఈవిషయాలను కూర్చి ఆయన మాట్లాడలేదు. చైనాపట్ల భారతదేశం దాదాపు ఒక పురస్కారంపాటు సౌహార్దతతో నేవ్యవహరించింది. అందుకు ప్రతిఫలంగా అది భారత దేశంమీద దండయాత్రకు పాల్పడింది. ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఆఫ్ఘనిస్తాన్ వంటి తటస్థరాజ్యాలు భారతదేశాన్ని సమర్థించవలసి వుంది. అంతేగాని గోడమీద పిల్లి వాటంగా వున్నందువల్ల ఎటువంటి లాభం వుండదు. ఒక బలవంతమైన రాజ్యం తన పక్కన బలాన్ని చూసుకొని ఇంకో దేశం మీద దాడిచేస్తే, దురాక్రమణకు దిగితే బలం అంతగా లేని రాజ్యాలన్నీ కలిసి ఆ రాజ్యాన్ని నిలువరించడానికి ప్రయత్నించాలి. ఇందులో "సౌహార్దం" కూడ ఒకమార్గం కావచ్చు. ఈ రాజ్యాలు దెబ్బతిన్న రాజ్యానికి కాదు బోధించవలసింది; దెబ్బతినిన రాజ్యానికే బోధించాలి.

దక్షిణ ఆఫ్రికామహిళా, జర్నలిస్టు, లండన్ నివాసియ రచయిత్రి మిస్. కరీబెన్‌సన్ ప్యాస్‌పోర్టును దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం స్వాధీనంచేసుకున్నది. ఇలాంటి విషయాలలో తనదేశానికి వివేకోదయం కలిగినట్లే మనకు ఏమితికెందిరంగుజాతుల సమస్యల దర్యాప్తుసంఘం ముందు సాక్షమిస్తూ విజ్ఞప్తి చేసింది.

దొంగనోట కేసు:

అనుకూలంగా చెప్పించటానికి పోలీసులు యత్నించారట

నిందితుల కథనం: కోర్టులో రాఘవరావు మూర్ఛ

మదరాసు, మే 15: అంతర్రాష్ట్ర దొంగ వందరూపాయల నోట్ల అభియోగంలో ఎనిమిదవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ కె. యస్. శంకరలింగ కోనార్ ఎదుట నిందితులు నేరు వాజ్మూలం యిస్తూ పోలీసులు, తాము కోరిన విధంగా వారిచేత చెప్పించటానికి అన్నిరకాల ప్రయత్నాలు చేసినట్లు పేర్కొన్నారు.

తాము చెప్పినట్లు వినకపోతే దీర్ఘకాలశిక్షలు చేయిస్తామని పోలీసులు తమను అదిలించి బెదిరించారనీ, యింకా నిందులుచేసి, పండ్లు సిగరెట్లు, చిల్లరడబ్బులుయిచ్చి తమను ఆనందంగా ఉంచటానికి ప్రయత్నాలు జరిగాయనీ వారు చెప్పారు.

54 సంవత్సరాల వయస్సున్న కోడంబాకం పోటోగ్రాఫరు రామరావు (నిందితుడు 15) తనకీ వ్యవహారం ఏమీ తెలియదని వాదించారు. వాజ్మూలం యివ్వటం పూర్తి అయినతరువాత నిందితుడు కోర్టులో మూర్ఛపోయాడు.

మేజస్ట్రేటు ప్రశ్నలకు సమాధానంగా తొమ్మిదవ నిందితుడు జి. నరసింగులుచెప్పిన యీ విధంగా చెప్పారు. "శ్రీరాములునాయుడు (నిందితుడు-పి 10) రెడ్డి (పి-7) నాలాడ్జింగ్ హౌస్‌లో ఉంటూవచ్చిన మాట నిజమే. కాని వారితో నేనెన్నడూ మాట్లాడేవాణ్ణికాదు. రెండవ అల్లపూపరు వెంకటస్వామినాయుడు నాలాడ్జీలోనిగదిలోవంద రూపాయలనోటుకు డిజైన్లు తయారుచేశాడనటం సరికాదు."

"నోట్లు" అచ్చువేసే సందర్భంలో తన లాడ్జీలో మంతనాలు జరిగాయన్న ప్రకటనను గూడా నిందితుడు, ఖండించాడు. "కృష్ణవేణమ్మ ఇంట్లో ఒక అమ్మాయుంత్రం వుంచిన మాట నిజమే. కాని నెల్లూరు తీసుకొనిపోవటకోసం శ్రీరాములునాయుడు కొన్నయంత్రమది. దబ్బిచ్చి ఆ మెషీన్‌ను నెల్లూరుకు తీసుకొనిపోతానని శ్రీరాములునాయుడు నాగ్గానం చేసినతరువాత, ఆమెషీన్ కొనటానికి దబ్బిచ్చాను. ఈ కొనుగోలుకింద చెక్కులు యిచ్చిమాటగూడా నిజమే. వాటిమీద చేయబడిన తేదీప్రకారం కాకుండా ముందే బ్యాంకులో ఇచ్చినందువల్ల అవి తిరస్కరించబడ్డాయి" అని నిందితుడు చెప్పాడు.

వందరూపాయలనోటు బ్లాంకులు, ఎన్‌లార్జిమెంట్లు తన గృహంలోని ఒక అలమరలో దొరకాయనీ, ఆ అలమర తాళవుచెవి తానే ఇచ్చాననీ చెప్పటంగూడా యథార్థం కాదని నిందితుడు తెలియజేశాడు.

వెంకటేశ్వర్లు ఇచ్చినసాక్ష్యాన్ని ఉదహరించి అతడు చెప్పిందంతా అబద్ధమనీ, నిజాయితీ లేని కారణంగా ఉద్యోగంనుంచి తీసివేసినందువల్ల అత డావిధంగా చెప్పాడనీ నిందితుడు నరసింహులు చెట్టి తెలిపారు. వెంకటేశ్వర్లు నిందితుని లాడ్జీలో గుమాస్తాగా పనిచేస్తున్నాడు.

1962 సెప్టెంబర్ 17న తాను అరెస్టు చేయబడ్డట్లు, తనను పోలీస్‌వాన్‌లో తీసుకొని పోలూరుండగా మొదటి ఆ పూపర్ వారయణస్వామి రాజను ప్రప్రథమంగా అందులోనే చూసినట్లు నిందితుడు చెప్పాడు. బ్యాంకులు, తదితర పనుపులు ఉన్నట్రంకును గూర్చి అతడుమాచాడు. ఈ ట్రంకు కోర్టులో అనేకసార్లు ప్రదర్శించబడ్డది. తనను అప్రూవర్‌గా తీసుకుంటామని నమ్మకం కలిగించినందువల్ల అబద్ధపు ప్రకటన చేశానని నిందితుడు చెప్పాడు.

వందరూపాయల నోటు తాలూకు రాగి, జింకు ప్లేట్ల కట్టను తీసుకోటానికి సంబంధించిన సాక్ష్యాన్ని ఉదహరిస్తూ, మేజస్ట్రేటుముందు అలాంటి అబద్ధపు ప్రకటన యివ్వవలసినదిగా తాను కోరబడ్డట్లు నిందితుడు తెలియజేశారు. నిజ మేమంటే 1962 సెప్టెంబర్ 21 రాత్రి, అసిస్టెంటు కమిషనర్, పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టరు ఒక జీపులో తనను తనముందటికి తీసుకు వెళ్లారనీ, తన భార్య (పి-17)ను గూడా జీపులో తీసుకు వెళ్లారనీ. ట్రిప్లికేన్‌దేవాలయం కొలనువద్దకు తనను తీసుకొనిపోరనీ, తాను, తన భార్య జీపులో కూర్చొని ఉండగా పోలీసు బృందం జీపుదిగివెళ్ల ఒక అరగంటలో తిరిగివచ్చారనీ నిందితుడు తెలిపాడు. తన భార్యను ఇంటివద్ద దిగనిడిచి, తనను తిరిగి పోలీస్ కమీషనర్ ఆఫీసుకు తీసుకుపోయారని చెప్పాడు. ఇదే యథార్థమనిగూడా నిందితుడు తెలియజేశాడు. జనరల్‌లో ఒక పండుగరోజున పోలీసులు, తనకు ఇంకా కొందరు ఇతర నిందితులకు విందు ఇచ్చారని ఆతడు చెప్పాడు. తను కెంతో సుఖంగా ఉండేటట్లు మాశారనీ తిరువాత కొన్నాళ్లకు 1963 ఫిబ్రవరి 20 న తన భార్య (పి.17) అరెస్టు చేయబడ్డదనీ నిందితుడు చెప్పాడు.

అచ్చుయంత్రం కొనుగోలు

తరువాత మేజస్ట్రేటు ప్రశ్నలకు శ్రీరాములునాయుడు (పి-10) సరాధానాలిస్తూ, 'నోట్లు' అచ్చువేయటానికి ప్రెస్ కొన్నానని చెప్పటం అబద్ధమన్నాడు. మదరాసులో ఒక సెకండ్‌హాండ్ ఎంటరింగ్ మెషీన్ కొనాలనుకొని వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం కోరింది ఆర్. వీరాస్వామి (పి. డబ్ల్యు-8) నరసింహులుచెట్టి (పి-9) ద్వారా నిందితుడు మదరాసులో యీడబ్బు ఏర్పాటు చేశాడు. రెండవ అప్రూవరు, వందరూపాయల నోటుకు డిజైన్లు తయారుచేసేటప్పుడు తాను పోజులుగా ఉన్నానని చెప్పటం సరికాదని నిందితుడు చెప్పాడు. రెండవ అప్రూవరును కమీషనర్ ఆఫీసువద్దనే చూశానన్నాడు.

ఈ కేసును గురించి ఏమైనా తెలుసునా? అని అసిస్టెంటు కమిషనరు ప్రశ్నించగా తెలియదని నిందితుడు బదాలిచ్చాడు. ఈ కేసులో తనకు ఏమైనా సంబంధం వున్నట్లు ఎవరిచేతనైనా చెప్పించవలసినదిగా నిందితుడు అసిస్టెంట్ కమీషనరును సహాయం చేశాడు ఎవరూ ముందుకు రాలేదు. పోలీసులు, అతని ఫోటో తీసుకొని 1962 సెప్టెంబర్ 29 న తిప్పి పంపివేశారు. ఈ కేసులో తనకు సహాయకరంగా ఇండస్ సినిమాలో పోలీసులు కోరారు.

1962 అక్టోబరులో మదరాసు అసిస్టెంట్ కమిషనర్ తనను రమ్మని తెలియబరచారని నిందితుడు చెప్పాడు. వారు ఒక్కరోజులోనే నిగదిలోవంద రూపాయలనోటుకు డిజైన్లు తయారుచేశాడనటం సరికాదు."

"నోట్లు" అచ్చువేసే సందర్భంలో తన లాడ్జీలో మంతనాలు జరిగాయన్న ప్రకటనను గూడా నిందితుడు, ఖండించాడు. "కృష్ణవేణమ్మ ఇంట్లో ఒక అచ్చుయంత్రం వుంచిన మాట నిజమే. కాని నెల్లూరు తీసుకొనిపోవటకోసం శ్రీరాములునాయుడు కొన్నయంత్రమది. దబ్బిచ్చి ఆ మెషీన్‌ను నెల్లూరుకు తీసుకొనిపోతానని శ్రీరాములునాయుడు నాగ్గానం చేసినతరువాత, ఆమెషీన్ కొనటానికి దబ్బిచ్చాను. ఈ కొనుగోలుకింద చెక్కులు యిచ్చిమాటగూడా నిజమే. వాటిమీద చేయబడిన తేదీప్రకారం కాకుండా ముందే బ్యాంకులో ఇచ్చినందువల్ల అవి తిరస్కరించబడ్డాయి" అని నిందితుడు చెప్పాడు.

వందరూపాయలనోటు బ్లాంకులు, ఎన్‌లార్జిమెంట్లు తన గృహంలోని ఒక అలమరలో దొరకాయనీ, ఆ అలమర తాళవుచెవి తానే ఇచ్చాననీ చెప్పటంగూడా యథార్థం కాదని నిందితుడు తెలియజేశాడు.

వెంకటేశ్వర్లు ఇచ్చినసాక్ష్యాన్ని ఉదహరించి అతడు చెప్పిందంతా అబద్ధమనీ, నిజాయితీ లేని కారణంగా ఉద్యోగంనుంచి తీసివేసినందువల్ల అత డావిధంగా చెప్పాడనీ నిందితుడు నరసింహులు చెట్టి తెలిపారు. వెంకటేశ్వర్లు నిందితుని లాడ్జీలో గుమాస్తాగా పనిచేస్తున్నాడు.

1962 సెప్టెంబర్ 17న తాను అరెస్టు చేయబడ్డట్లు, తనను పోలీస్‌వాన్‌లో తీసుకొని పోలూరుండగా మొదటి ఆ పూపర్ వారయణస్వామి రాజను ప్రప్రథమంగా అందులోనే చూసినట్లు నిందితుడు చెప్పాడు. బ్యాంకులు, తదితర పనుపులు ఉన్నట్రంకును గూర్చి అతడుమాచాడు. ఈ ట్రంకు కోర్టులో అనేకసార్లు ప్రదర్శించబడ్డది. తనను అప్రూవర్‌గా తీసుకుంటామని నమ్మకం కలిగించినందువల్ల అబద్ధపు ప్రకటన చేశానని నిందితుడు చెప్పాడు.

సమావేశానికి అనుకూలమైన పరిస్థితి ఏర్పడితే చైనాతో మంతనాలు

నెహ్రూ ప్రకటన: అట్లా కానిపక్షంలో చర్చలు సాగి లాభంలేదని వివరణ

న్యూఢిల్లీ, మే 15: చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లేను కలుసుకోడానికి తను ఎట్టి అభ్యంతరమూ లేదని, అయితే అంతకుముందు అట్టి సమావేశానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడని పక్షంలో అది జరిగిగూడా లాభంవుండదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆసియా వార్తాసంస్థ తాలూకు ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ సందర్భంలో శ్రీనెహ్రూ ఈసంస్థ తాలూకు ప్రతినిధులు కాశ్మీరు గురించి, మలేషియాన గురించి, ఇంకా ఇతర విషయాలను గురించి వేసిన ప్రశ్నలకుగూడా సమాధానం ఇచ్చారు. పాకిస్తాన్‌తో ఇప్పుడు భారతదేశం పోగిస్తున్న మంతనాలవల్ల ఫలితం ఏమీ కల్గింగం లేదని, ఏమైనా పాకిస్తాన్‌లో తమకున్న అన్నితగాదాలు ఎట్టికైనా శాంతియుతంగానే పరిష్కారం కావలసివున్నదని, అందుకోసం తాము అన్ని ప్రయత్నాలు చేస్తూనే వుంటామని శ్రీ నెహ్రూ చెప్పారు.

కశ్మీరు వ్యవహారాన్ని గురించి ఇట్లా అన్నారు: "ఆస్థేయ ఆసియాలో శాంతిని, అభివృద్ధిని భారతదేశం పరిపాలిస్తున్నది. మాకు మలయా, ఇండోనేషియా, ఫిలిప్పైన్సులతో మైత్రివున్నది. అందువల్ల ఈ రాజ్యాలు తమలో తాము ఈ సమస్యను పరిష్కరించుకోగలవని ఆశిస్తున్నాను."

ఈ వ్యవహారంలో మీరు మధ్యవర్తిత్వం జరపమంటే జరుపుతారా అని అడగ్గా, శ్రీ నెహ్రూ అందుకు భారతదేశం సైమ్యాన్ని వక్కంచేశారు. "ఇందులో తలదూర్చడం మాకు ఇష్టంలేదు. మేము తేల్చుకోవలసిన సమస్యలే చాలావున్నాయి" అన్నారు.

చైనా-భారత్ తగాదానుగూర్చిన ప్రసావన వచ్చినప్పుడు శ్రీ నెహ్రూ కొలంబో రాజ్యాల కృషినిగురించి ముందు వివరించారు. భారతదేశము, చైనా కలుసుకొని మాట్లాడ్డానికి వీలైన పరిస్థితి ఏర్పడ్డానికి వీలుగా మాత్రమే ఆ రాజ్యాలు తమ ప్రతిపాదనలు చేశాయని, వాటిని భారత పార్లమెంటు ఆమోదించిందని, చైనాగూడా వాటిని ఆమోదిస్తే మంతనాలు ప్రారంభం కావడానికి అడ్డంలేదని చెప్పారు. సూత్రప్రాయంగా వాటికి ఆమోదించినట్లు చెబుతున్న చైనా ఇంకా వాటిని పూర్తిగా ఆమోదించలేదు అన్నారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ బెల్గాంలో ప్రసంగిస్తూ దేశానికి దుశ్శకునం ప్రమాదం సంభవించిన సమయంలో భాష; కులం, మతం వగైరాలమీద ఇచ్చే తగాదాలు నుస్తి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైసూరులోవున్న బెల్గాం-కార్వార్ ప్రాంతాలను మహారాష్ట్రలో చేర్చాలని ఈ సభలో నినాదాలు జరిగాయి.

పరీక్షాధికారులకు దేహశుద్ధి!

డక్కా, మే 15: నిన్న కుస్తియాలో మెట్రిక్యులేషన్ పరీక్షా కేంద్రంవద్ద సంఘర్షణకు పూనుకున్న విద్యార్థులను చెల్లాచెదురు చేయటానికి పోలీసులు పలుమార్లు ఆకాశంలోనికి కాల్పులు జరిపారని వే డిచటికి చేరిన వార్తలు తెల్పుతున్నాయి.

కాపీలు కొట్టినందుకు కొంతమందిని పరీక్ష వ్రాయనివ్వకుండా వెళ్ళగొట్టటంతో విద్యార్థులు సబ్ డివిజనల్ ఆఫీసరును, జిల్లా స్కూలు ప్రధానోపాధ్యాయునిపై చేయి చేసుకున్నారని, వెంటనే పోలీసులు రప్పించబడ్డారని వార్తలు తెల్పుతున్నాయి. ఎస్. డి. ఓ. ప్రధానోపాధ్యాయుని చర్యకుశాంతియుతంగా నిరసన తెల్పటానికి గుమికూడగా పోలీసులు తమపై లాఠీ ప్రయోగం జరిపారని విద్యార్థులు ఆరోపించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఎం, డి. డిగ్రీ ఫలితాలు

1963 ఏప్రిల్‌లో జరిపిన ఎం డి. డిగ్రీ పరీక్షలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

బ్రాంచ్ 1 మెడిసిన్ (థెరాపిక్ మెడిసిన్‌తోసహా): 3 27 28 31 37 40 44 47 51.

బ్రాంచి 2—ఎ. పాథాలజి (బాక్టీరియాలజీతోసహా): 10 52 53 55 57 58 60.

బ్రాంచి 2-బి. బాక్టీరియాలజి (పాథాలజీతోసహా): 61 62 63 64.

బ్రాంచి 3—అబ్‌స్టెట్రిక్ మెడిసిన్, స్త్రీలరోగాలు: 13 70 71 75 77 80 86 87 91 94.

బ్రాంచి-4ఫార్మకాలజి, థెరాపెంటిక్స్: 98 మాత్రం.

విలాసయాత్రలో కుటుంబ గండం

మైసూరు, మే 15: చామరాజనగర్ తాలూకా కాంగ్రెస్‌సంఘం అధ్యక్షుడు శ్రీ నంజుండపెట్టి భార్య, 5 గురు పిల్లలు నేడు కృష్ణరాజసాగర్‌లో చనిపోయి తేలుతూ కన్పించారు.

శ్రీ నంజుండపెట్టి భార్యతో పిల్లలతో గత సోమవారంనాడు కృష్ణరాజసాగర్‌ను చూట్టానికి వెళ్ళారు. అక్కడ ఆయన యాత్రికుల విశ్రాంతి మందిరంలో బసచేశారు. సోమవారం ఉదయం ఆయన భార్యాపిల్లలు కన్పించలేదు. ఆయన పోలీసులకు రిపోర్టు చేశారు.

ఇప్పుడు వారిసంగతి ఇట్లా తేలింది

అఖిలభారత హయ్యర్ సెకండరీ పరీక్షలు

న్యూఢిల్లీ, మే 14: కేంద్ర సెకండరీ విద్యామండలివారు 1966 నుంచి అఖిలభారత హైయ్యర్ సెకండరీ పరీక్షలు జరుపుతారు. అందుకు అవసరమైన పాఠ్య ప్రణాళికను, సిలబస్‌ను ఇవ్వడువారు ఆమోదించారు.

1963-64 నుంచి కేంద్రం అధీనంలో నడుస్తున్న అన్ని పాఠశాలల్లోను, రాష్ట్ర ప్రాంతాలరంగా ఈ మండలి గుర్తించిన పాఠశాలల్లోను 9 వ తరగతినుంచి ఈ పథకాన్ని అమలుపరుస్తారు.

ఇప్పుడు ఇట్టి పాఠశాలలు 355 వున్నాయి. పెహరాన్‌లో గూడా ఒకపాఠశాల వుంది.

ఈ స్కీములోని ముఖ్యాంశాలు ఇవి:

ఈ పరీక్షకు కూర్చోదలచే ప్రతి విద్యార్థి కనీసం మూడుభాషలు చదవాలి. అందులో ఒకటి ఇంగ్లీషు, హిందీగూడా వుంటుంది. ఫ్రెంచి, జర్మన్, రష్యన్ మొదలైన విదేశీ భాషలకుగూడా ఇందులో స్థానంవుంది.

ఇవిగాక లెక్కలు, సైన్సు, భారత సంస్కృతి, చేతివని పరీక్షలుగూడా వుంటాయి. వేరే ఐచ్ఛికవిషయాలను గూడా చాడంటివి అభ్యసించాలి. ప్రతి అంశంలోను 33 మార్కులు కనీసం రావాలి.

వర్తకవాణిజ్యాలు:

అమ్మకంపన్ను వసూలులో కొత్తపద్ధతులవల్ల చిక్కులు

ప్రతి ప్రభుత్వము పన్నుల రూపేణా ప్రజలవద్ద నుంచి ధనము వసూలు చేస్తుంది. మరల తన ప్రజలకు అనేక రూపములుగా ఖర్చు పెట్టుతుంది. ఇటువంటి పన్నులలో అమ్మకము పన్ను ఒకటి. మద్యనిషేధము అమలు చేయుటలో వచ్చిన లోటును భర్తీ చేసుకొనుటకు ప్రప్రథమముగా దీనిని ప్రవేశపెట్టియున్నారు. కాని అప్పటిలో పన్నులేటు చాల తక్కువ. బాధలేకుండా ఉండెడిది. తరువాత ప్రభుత్వము పారికి ఇది కామధేనువు అయినది. టాక్సు పెరుగుట, అనేక మార్పులకు గురియగుట, వర్తకుల బాధలు పెరుగుట జరుగుతూ వచ్చినది. వర్తకులు పన్నులను కట్టుటకు ఎవుడు వెనుకాడలేదు. విధి నిర్వహణములో కొన్ని ఇబ్బందులు ఏర్పడినవి. అధికారులజులుం పెరుగజొచ్చినది.

అమ్మకమువన్ను చట్టములో గల లోపములను సవరించుటకును, వర్తకుల ఇబ్బందులు తొలగించుటకును, ఆంధ్ర రాష్ట్ర ఆదాయము పెంచుటకును ప్రస్తుత పరిస్థితులు సౌకర్యముగా పరిశీలించి, తమ సలహాలను యివ్వవలసినదిగా లోకనాథన్ గార్టి ఆంధ్రప్రభుత్వము ఇటీవల కోరినది. లోకనాథన్ ఇటువంటి విషయములలో నిపుణుడు. రాష్ట్రమంతట పర్యటించి, వర్తక ప్రముఖులను సంప్రదించి, తన అభిప్రాయములను ప్రభుత్వము వారికి అందజేసి యున్నారు. మొత్తము మీద ఆయన అభిప్రాయములను పూర్తిగా అమలు చేసినచో వర్తకులోకమునకు కొంత మేలు కలిగియుండెడిది. అట్లుగాక వారి సూచనలతో తమ అభిప్రాయములను జత పర్చి, మన ప్రభుత్వమువారు క్రొత్త సవరణలు రూపొందించియున్నారు. లోకనాథన్ గారి సలహాలు అందిన వెంటనే వ్యవధి లేకుండా, ఈ బిల్లు ప్రతిపాదించబడినది. గెజెట్‌లో ప్రచురితమైన తర్వాత వ్యవధి లేకుండా బిల్లు ప్రవేశపెట్ట బడినది. దీనినిబట్టి చూడగా ప్రజాభిప్రాయమును గమనించవలసిన అవసరము మన ప్రభుత్వమునకు లేదా? అని ప్రశ్నించవలసి వస్తున్నది. ఇక దళ్లలోని అంశాలను పరిశీలించిన పరిస్థితి మరీ ఆందోళన కరముగా వున్నది.

2 లక్షల టర్నోవరు గల వర్తకులపై నూటికి 25 నయాపైసలు సర్ ఛార్జీ ఒకటి. ఈ విధానము అంగీకరించినచో అదే 50 నయాపైసలు, ఒకరూపాయ అయిన ఎంతదూరము పోగలదో అని సంకోచము కలుగుచున్నది. వ్యాపారము చేసినంత మాత్రాన అందరికి లాభము వచ్చుటలేదు. నష్టముమువచ్చినను కట్టునది అమ్మకము పన్ను. అధిక లాభాలను గుంజుటకు అనేక శాసనములు వుండగా ఈ సర్‌ఛార్జి ఏలనో బోధపడుకున్నది.

మిక్కిలి బాధకరమైన విషయము ఏడ్నా టర్నోవరు విషయములో వ్యాపారి బుజువు చేసికొనలేని పక్షములో, లేదా అట్టి బుజువు అధికారి అంగీకరించని పక్షములో, వివాదములో నున్నటర్నోవరుపై 7 రెట్లు జుల్మానా విధించు అధికారము ఈ శాసనమువలన లను పాటించకపోవుట యెందులకో ప్రజాప్రతినిధులకే తెలియాలి.

పన్నులు పెంచిన ఆదాయము పెరుగునని ప్రభుత్వమువారు భావించుచున్నట్లు కనుబడుచున్నది. దానితోపాటు డిపార్టుమెంటు ఖర్చులుకూడా పెరుగుటలేదా? లాభమేమి? నిరక్షరాస్యులు ఎక్కువ శాతము గల మనదేశములో శాసనములు పెరుగుట వలన మార్పులు అధికమగుట వలన అనిశ్చిత పరిస్థితిని స్వార్థ పరులైన అధికారులు తమ స్వార్థమునకై వుపయోగించుకొను ప్రమాదము గలదని ప్రభుత్వమువారు గుర్తించిన యీ దేశములో శ్రేయస్సులో మన్న ప్రజాస్వామ్యవ్యవస్థకు ఎంతైన మేలుచేకూర్చిన వారు కాగలరు. అనాలోచిత శాసనములవల్ల వర్తక వ్యాపారములు దెబ్బతిని, ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థకుకూడ నష్టమగు వాటిల్లవచ్చునని గుర్తించినచో ఈ దేశమునకు ఎంతైన శుభము కలుగవచ్చును.

శ్రీ

మండవిల్లి
ఆదినారాయణమూర్తి
[ఆంధ్ర స్టేట్ గన్నీ గ్రేడర్స్ సంఘం, (విజయవాడ) సహాయ కార్యదర్శి]

లేఖలు

స్కూలర్ షిప్పులుగ హాస్టల్ గ్రాంటు

ఆర్యా, ఈమధ్య ఆంధ్రప్రత్రిక సంపాదకులేఖల్లో శ్రీ డి. రంగాచార్యులుగారు హరిజన హాస్టల్సును గూర్చి వ్రాసిన వారి అభిప్రాయాలను నేను బలపరుస్తున్నాను. రాష్ట్రములో ఏ రెండో, మూడో వసతిగృహాలు సక్రమంగ జరుగుతుంటే జరుగుతూ ఉండవచ్చును. హాస్టల్సు వ్యాపారంగానే నడుస్తున్నాయనేది సత్యం. అందుచేత వారు కోరినట్లుగ ఆ గ్రాంటు సొమ్ము విద్యార్థులకే స్కాలర్ షిప్పులుగ ఇవ్వడం శ్రేయస్కరం.

ఇప్పుడు హైస్కూల్సు, మిడిల్ స్కూల్సు ఎక్కడి కక్కడే రెండు, మూడేసి గ్రామాలకూ, అందుబాటులో ఉంటున్నాయి. దేనికీ మైళ్ళ దూరమునగల విద్యార్థులకే హాస్టల్సులో ప్రవేశానికి గ్రాంటు పొందడానికి అర్హతనే రూలునుబట్టి దగ్గరలో స్కూలు ఉన్న, అందుకని మలొక స్కూలుకు పోయి చేరడమో, లేక మలొక దూరపు, పూరు పేరు మీద చేరడమో చేస్తున్నారు. కొందరికి భోజనం పెట్టకనే పేర్లు చూపించి గ్రాంట్లు పొందుచున్నారు. ఇందుకూ హాస్టల్ మానేజ్మెంట్లే కారణంగాదు. డిపార్టుమెంటు ఉద్యోగులు, స్థానికంగ పలుకుబడిగల రాజకీయ వాయకులును కొంతవరకు కారణం. ఇలాంటి అవినీతికి అస్కారం లేకుండగ ఆ సొమ్ము విద్యార్థులకే స్కాలర్ షిప్పులుగ ఇవ్వమనే కోరికను ప్రభుత్వం అంగీకరిస్తుందని ఆశిస్తున్నాను.

(పిన్నమండ) ఉండ్రు వెంకటరెడ్డి

చక్కెరపంపిణీ పద్ధతులు

ఆర్యా, చక్కెర కంట్రోలు రావడంతో స్టాకు సప్లయిలో కొంత లోపం ఉన్నా, పంపకంలో తగినంత చురుకుదనం, పద్ధతి అనుసరించని కారణంగా కొంత ఆనవసర ఇబ్బంది సృష్టించబడింది. ఈ విషయమై ఒకసారి జిల్లా కలెక్టరుతోనూ, అనేకసార్లు రీవిన్యూ డివిజనల్ ఆఫీసరుతోనూ కలిసి మాట్లాడడం జరిగింది. కొత్తవారికి పంపకం కైసన్నులు ఇచ్చేముందు మంచి రికార్డు ఉన్న పాత రీసైలు డిస్ట్రిబ్యూటర్లకంతా పంపకం అప్పగించి, వచ్చిన స్టాకును వచ్చినట్లు ఈ డిస్ట్రిబ్యూటర్లకు తక్షణమే అప్పగిస్తే పత్రిడి తగ్గుతుంది. స్టాకు రావడం కొంత ఆలస్యమైతే—వారికి అమ్మకానికి పంచడం మరికొంత ఆలస్యం చెయ్యడం అర్థంకానివనే కాకుండా, అనవసర అపోకర్యం కలిగించడం అవుతుంది. ఇక చిల్లర అమ్మకపుదారులను యుద్ధ ఫండు కట్టమనడం అసమంజసంగా వుంది. చక్కెరకు యుద్ధ ఫండు అడ్డం పెట్టటం సరి అయినదికాదు. ఈ విషయంలో అడగడం—ఇచ్చినవారిమండి తీసుకొనడం, లేక గతంలో ఇచ్చిన రసీదులు చూపిస్తే ఒప్పుకొనడం ఏదో ఒక పద్ధతి ఉండాలేగాని, అత్యవసరమైన బక్కెర పంపకానికి ఇది అడ్డం పెట్టడం నేటి అత్యవసర పరిస్థితినే సరిగా అర్థం చేసుకోలేదని చెప్పక తప్పదు. ఇదే వరస పెండ్లి, అవసరాలకు, ఇతర నిత్యావసరమునకు చక్కెరకొరకు వచ్చేవారికి సహితం అడుగుతున్నారని వినటానికి విచారంగాఉంది. హోటళ్ళు, మోడాషాపులు, బేకరీలు, టీ బంకులు వగైరాలకు కనీసం గతంలో ఇస్తున్న కోటా తప్పక ఇవ్వటమేగాక, సకాలంలో ఇచ్చే ఏర్పాటు చేయాలి. అదేవిధంగా చక్కెర చిల్లరగా అమ్మేవారిని వార్డుల వారిగా విభజించి, ఏ యే వార్డు అవసర మెంత ఉందో ఉజ్జాయింపుగానైనా లెక్కించి, అచ్చట పంపకం జరిగేట్లు చూడాలి. ఈ విషయాలన్నీ అధికార్లతో బర్చించడం జరిగింది. ఈ పద్ధతులలో మరుకుగా పని సాగించి, పత్రిడిని అరికట్టవలసినదిగా కోరుచున్నాను.

(నెల్లూరు) జి. సి. కొండయ్య (ఎం. ఎల్. సి.)

బిక్షగాండ్ల బెడద

ఆర్యా, రాజంపేట తాలూకాలో బిక్షగాండ్ల బెడద బాస్తిగా వున్నది. శారీరకంగా ఏలాంటి లోపము

కారిబూ విమానాలు: కెనడా సహాయం

125 లక్షల డాలర్ల ఋణపత్రంపై ఉభయపక్షాల సంతకాలు

అట్టావా, మే 15: కెనడా వద్దనుండి 16 కారిబూ విమానాలను కొనటానికి వీలిచ్చే భారత-కెనడా ఋణ వప్పందంపై నిన్న ఇచట సంతకాలు జరిగాయి. ఈ వప్పందం ప్రకారం కెనడా భారత్‌కు 1 కోటి 25 లక్షల కెనడా డాలర్ల ఋణమిస్తుంది. భారత్ ఈ ఋణంతో విమానాలనే గాక, ఆ విమానాలకు సంబంధించిన విడిభాగాలను కూడా కొంటుంది. డిహావిల్లాండ్ విమానకంపెనీ వీటిని నమ్ముతుంది.

ఈ ఋణాన్ని అయిదేళ్ళపాటు యిస్తారు. వడ్డీని మామూలు వాణిజ్యరేటు ప్రకారం తీసుకుంటారు. కాని భారత్ ప్రస్తుత సరి స్థితిని గుర్తించి కెనడా ప్రభుత్వం వడ్డీ రేటులో సగాన్ని త్రోసివేస్తూ 20 లక్షల డాలర్లను బేరర్సుగా యిస్తున్నది.

ఈ విమానాల రవాణా ఈ ఏడాది ఆఖరున ప్రారంభమవుతుంది. 1964 మధ్యప్రాంతానికి పూర్తవుతుంది. ఈ విమానాలు రవాణా విమానాలుగా ఉపయోగిస్తడతాయి.

వప్పందంపై భారతదేశం తరఫున భారత ఆర్థిక, రక్షణ వ్యవహారాల సమన్వయ శాఖ మంత్రి, శ్రీ టి. టి. కె. కృష్ణమాచారి కెనడా తరఫున కెనడా విదేశాంగమంత్రి, శ్రీ పి. మార్టిన్ సంతకాలు జరిపారు.

శ్రీ కృష్ణమాచారి ఇచట రెండు రోజులు ఉన్నారు. ఆ సమయంలో వారు కెనడా ప్రధాని, శ్రీ లెస్టర్ పియర్సన్, రక్షణమంత్రి, ఆయుధోత్పత్తి మంత్రులను కలుసుకున్నారు

వప్పందంపై సంతకాలు జరిపిన తదనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ కృష్ణమాచారి తేలిక బరువులను మోయగల ఈ విమానాలు భారత తూర్పు సరిహద్దులకు బాగా ఉపయోగపడతాయని ఉత్తర సరిహద్దులకు ఎక్కువ బరువును మోయగల విమానాలు అవసరమని తెల్పారు. ఎక్కువ బరువులను మోయగల విమానాలను భారత్ అమెరికా నుండి ఎన్ని తెచ్చుకోగలదో చూసుకున్నాక కెనడానుండి ఇంకా ఎన్ని కారిబూ విమానాలు కావలసివున్నదీ పరిశీలిస్తుందని వారు చెప్పారు.

అమెరికా ఆయుధ సహాయంగూర్చి ఉన్నత స్థాయి చర్చలు జరపటానికి శ్రీ కృష్ణమాచారి నేడు వాషింగ్టన్ వెళుతున్నారు. అట్టావానుండి వారు ప్రత్యేక కెనడా వైమానిక దళం విమానంలో వెళ్తారు. వాషింగ్టన్‌లో సంప్రతింపులు ముగిశాక వారు లండన్‌కు వెళ్ళి అక్కడినుండి ఢిల్లీ చేరుకుంటారు.

శ్రీ కృష్ణమాచారి శ్రీ డీన్ రస్క్, శ్రీ ఎవెరెల్ హారిమన్, శ్రీ కాలర్డ్ మెక్నామరలతో సమావేశమవుతారు. శ్రీ కెనెడీని కూడా వారు కలుసుకునే అవకాశమున్నది.

భారత్‌కు భారీత్తున పాశ్చాత్య సహాయం లభించే అవకాశాలనుగూర్చి వాషింగ్టన్‌లోని దౌత్య ప్రతినిధివర్గానికి ఏమంత ఆశలు లేవని నిన్న 'బాల్టిమోర్ సన్'కు వాషింగ్టన్ నుండి వార్త అందింది. ఇటీవల భారత సాంకేతిక సైనిక ప్రతినిధివర్గం ఇచటకొచ్చి ప్రాథమిక సంప్రతింపులను జరిపినప్పుడు ఉభయపక్షాల మధ్య బొత్తిగా అంగీకారం కుదరలేదని భారత దౌత్య ప్రతినిధివర్గాలు బెట్టుపెట్టినట్టు ఈ వార్త తెల్పింది. భారత ప్రతినిధివర్గం సమర్పించిన కార్యక్రమం ప్రకారం భారత్‌కు వచ్చే మూడేళ్ళలో 100 కోట్లు, 150 కోట్ల డాలర్ల మధ్య విదేశీ ద్రవ్యం అవసరమని తెలుస్తున్నది.

బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా నుండి అటువంటి సహాయం లభించడానికి వీలా 40 కోట్ల డాలర్ల చొప్పున సేకరణకే ఉద్దేశం అమెరికాకు ఎన్నడూ లేదని ఈ వార్త తెల్పుతున్నది.

పరిశ్రమల అభివృద్ధే ప్రభుత్వ ఆశయం

మంత్రి లక్ష్మీనరసయ్య వివరణ

హైదరాబాదు, మే 15: రాష్ట్రంలో అన్నిరకాల పరిశ్రమలు - చిన్నవీ, పెద్దవీ కూడా - సాధ్యమైనంత త్వరలో ఏర్పడేట్లు చూడటమే ప్రభుత్వ ఆశయమని పరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య తేలియజేశారు.

కల్లు బొల్లు వ్యాపారస్థులు చిరాగ్ అలీ వీధిలో నెలకొల్పినట్టి అద్దా ఫ్యాక్టరీని గత సోమవారంనాడు తిలకించినమీదట మంత్రి ఈ విషయం వెల్లడించారు.

ఈ ఫ్యాక్టరీ 1959 లో 20 మంది పనివారితో ఏర్పాటు అయింది. ఇప్పుడు దీంలో దేశీయ, విదేశీయయంత్రాలు ఎన్నో ఉన్నాయి. 60 మందికిపైగా పనిచేస్తున్నారు.

ఫ్యాక్టరీ వంతస్తీకరంగానే పనిచేస్తున్నదనీ, ప్రభుత్వం తరఫునకూడా పూనుకుంటే బాగుండునని మంత్రి సూచించారు.

గతనాలుగేళ్ళలో ఆంధ్రప్రదేశ్ సత్వరాభివృద్ధి సాధించిందనీ, రకరకాల పరిశ్రమల వెలిశాయనీ డా॥ లక్ష్మీ నరసయ్య అన్నారు. త్వరలో సిథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీవంటి పెద్ద పరిశ్రమలు కూడా ఏర్పడగలవని, వీటివల్ల నందలాది నిరుద్యోగులకు ఉద్యోగవసతులు లభిస్తాయనీ తెల్పారు.

పరిశ్రమలకు కావలసిన సహాయం అందజేయడానికి తాము సర్వదా సిద్ధంగా ఉన్నామని శ్రీ లక్ష్మీ నరసయ్య ప్రభుత్వం తరఫున హామీ ఇచ్చారు.

మాస్కోలో గూఢచారి చర్యలు కొనసాగించినందుకుగాను బ్రిటిష్ వ్యాపారి శ్రీ వెల్లివైనీకు ఎనిమిదేళ్ళ జైలుశిక్ష, సోవియట్ శాస్త్రజ్ఞుడు పెన్కొవస్కీకి మరణశిక్ష విధిస్తూ సోవియట్ సుప్రీంకోర్టు అధ్యక్షుడు లిక్వార్ బెరిసోవ్ తీర్పు చెప్పారు. —యు. పి. ఐ.

ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులపై మహారాష్ట్ర మంత్రి కన్నెర్ర

నదీజలాలవివాదంలో కేంద్రమంత్రి వైఖరిపై చవన్ విమర్శ

బొంబాయి, మే 15:

జినాభానుబట్టి కృష్ణా గోదావరినదులజలాలను పంచిపెట్టినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులకు కావలసిన నీరు అందనిపక్షంలో ఆ ప్రాజెక్టులమీద పడుతున్న ఖర్చు లాభదాయకంకాకుండాపోగలదన్న భయం కేంద్ర జలవిద్యుత్ శాఖామాత్యులకు ఉన్నట్లు కన్పిస్తున్నదని మహారాష్ట్ర నీటిపారుదలలమంత్రి శ్రీ శంకర్‌రావు చవన్ నేడు కృష్ణా గోదావరిజలాలపై ప్రారంభమైన అఖిలపక్షమహాసభలో చర్చలను ప్రారంభిస్తూ వెల్లడిచేశారు.

రాష్ట్ర శాసనసభ సభ్యులు, రాజకీయ నాయకులు; ప్రముఖ ఆర్థికవేత్తలు, వ్యవసాయ నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ఇంజనీర్లు సమావేశమయ్యారు. ఈ సమస్యలో జాప్యం జరుగకుండా న్యాయసమ్మతమైన కోరికను రాబట్టుకునే మార్గాలను అన్వేషించటమే ఈ సమావేశం లక్ష్యమని శ్రీ కన్నం వార్ తెల్పారు. ఇది తాము చేయవలసిన ధర్మమే గాక భావితరంవారి శ్రేయస్సును కోరి నిర్వహించవలసిన బాధ్యతగూడా అని వారన్నారు.

అటువంటి భయం ఎవరికివున్నా అభయాలను తీర్చడానికి తాము సిద్ధంగా వున్నట్లు గూడా ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు. ఈ నదులలోని జలాలు కొన్ని ముఖ్యమైన సిద్ధాంతాలను అనుసరించి పంచబడాలన్నదే మహారాష్ట్రం కాదాయని, బనాభా, సేద్యానికి అనువైన భూములు మొదలైన ముఖ్యసూత్రాలకు అనుగుణంగా ఈ జలాల పంపిణీ జరగడం సరియైన పద్ధతే అని కేంద్రజలాల విద్యుత్ మంత్రిగూడా అంగీకరించారని, అయితే వాటిని ఆచరణలో పెట్టబోయే సరికే కష్టాలు ఎదురౌతాయని ఆయన అన్వారనిగూడా శ్రీశంకర్‌రావు చవన్ ఈసభకు తెలియజేశారు.

"మేము చెప్పిన సూత్రాలు మంచివని అంగీకరించినప్పుడు ఈ కష్టాలు ఏమిటో ఎక్కడివో మాకు అర్థం కాకుండా వుంది." అన్నారు.

శ్రీ చవన్ తమ ప్రసంగంలో ఇంకా ఇట్లా అన్నారు: మద్రాసుకు ఇవ్వడానికి అంగీకరించిన 15 టి. ఎం. సి. నీటిని కె. సి. కాల్వద్వారా సరఫరా చెయ్యాలన్న షరతు ఒకటి వుంది. ఆ విషయాన్ని కేంద్రజల విద్యుత్ మంత్రి లోక్‌సభలో ఈ షరతుమగూర్చి చెప్పనేలేదు వదలిపెట్టారు. అందువల్ల ఆయన్ను ఈమధ్య ఢిల్లీలో మహారాష్ట్ర ప్రతినిధులమైన మేము, కలుసుకున్నప్పుడు, మద్రాసుకు ఆ నీటిని ఇవ్వడాన్నిగూర్చి మహారాష్ట్రం అంగీకారాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు తెలియజేశారు. ఇందుకు ఒకకారణం పరిస్థితులు మారడం. రెండవకారణం, మద్రాసుకు మంచి నీటికోసం సరఫరాచేసే నీటిని వ్యవసాయపు పనులకు వాడుకోదలస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించడం.

కృష్ణా నీటిపంపకానికు జనాభానుబట్టి పంచినట్లయితే, మహారాష్ట్రానికు కావలసిన నీరు వాటికి అందడమేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జున సాగర్‌తో సహా, ఇప్పుడువున్న అన్ని ప్రాజెక్టులకు తగినంతనీరు అందుతుంది ఇక్కడ ఇంకోసంగతికూడా గుర్తుపెట్టుకోవాలి. గోదావరినుంచి మళ్లించి కృష్ణలో ఆ నీటిని కలిపే పథకంవల్ల ఆంధ్రప్రదేశ్‌కు లాభం కల్గుతుంది. ఎంతోనీరు ఇందువల్ల ఆ రాష్ట్రానికి లభిస్తుంది. ఇట్లా ఈ నదులతాలూకు జలాలను పొందడం విషయంలో ఆంధ్రప్రదేశ్ ఖండమైన మేలును పొందల్గుతున్నది.

మహారాష్ట్ర వాదం

బొంబాయి, మే 15: నదీజలాల వివాదంలో మహారాష్ట్ర వాదం అర్థవంతమైనది, సకారణయుతమైనది అని తనకు గట్టినమ్మకం కలిగిందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ నేడిచట చెల్లడి చేశారు.

కృష్ణా-గోదావరీ నదీజలాల సమస్యను పరిశీలించటానికి అఖిలపక్ష రాష్ట్ర సమావేశం జరిగింది. అందులో ప్రసంగిస్తూ శ్రీ కన్నంవార్ రాజ్యాంగంరీత్యా, ఆచరణరీత్యా మన దేశం ప్రజాస్వామిక రాజ్యమని అందువల్ల, సకారణయుతమైన వాదానికే బలం ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంలో రాష్ట్ర సంక్షేమం కోరి ఎస్ లై సందేశాన్ని పంపియుండవచ్చునని భావిస్తున్నారు. శ్రీ పెరీరా శ్రీలంకలో వారంరోజులు ఉండవచ్చును.

భారత్, చైనామధ్య సంప్రతింపులకు కొలంబోసభ రాజ్యాలు కొత్త ప్రతిపాదనచేసే అవకాశం లేకపోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సమస్యలో తర్వాత చేయవలసిన పనికిగాను సింహళదేశం ప్రధాని శ్రీ భండారనాయకే ఎదురు చూసే వుండని నేడు 'సిలోన్ అబ్జర్వర్' వ్రాసింది.

వెంకటగిరిలో సహకార వ్యవసాయ పైలట్ పథకం ప్రారంభం

రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరం నాయుడుకు ఘనసన్మానం

వెంకటగిరి, మే 14: ఇక్కడ భూమి తనఖా బ్యాంకు, మార్కెటింగ్ సంఘం, సహకార వ్యవసాయం పైలట్ పథకాలకు ఆంధ్రప్రదేశ్ సహకారశాఖ రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరనాయుడు ఈనెల 6 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

గ్రామీణ బ్యాంకు గిడ్డంగి భవనానికి, చేనేత పారిశ్రామిక సంఘ కార్యాలయ భవనానికి ప్రవేశోత్సవం జరిపారు.

శ్రీ జి. చంద్రశేఖరం ఇక్కడికి రాగానే రాజమహల్ వద్ద సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ అల్లం కృష్ణయ్య, డా. కెప్టెన్ రామచంద్రరావు, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జ్యావల్లి రాజగోపాలరావుగార్లు పూలమాలలు వేసి, మంగళ వాద్యములతో ఘన స్వాగత మిచ్చారు. గ్రామీణ బ్యాంకు భవనంవద్ద బ్యాంకు అధ్యక్షులు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి, శ్రీ ఎం. నంబెరు మాల్‌పెట్టి, చేనేత సహకార సంఘ కార్యాలయమువద్ద సంఘాధ్యక్షులు శ్రీ బి. బాలాజీ రిజిస్ట్రారుగారి పూలమాలలువేసి, స్వాగతం చెప్పారు.

శ్రీ అల్లం కృష్ణయ్య అధ్యక్షతన సహకార సంఘాల ప్రతినిధుల సభ జరిగింది. గ్రామీణ బ్యాంకు తరఫున శ్రీ వసుమర్తి బుజ్జయ్య చేనేత సహకార సంఘం తరఫున శ్రీ మాదన, వెంకటయ్య, వి. పి. స్టోర్స్ తరఫున శ్రీ జ్యావల్లి రాజగోపాలరావు సహకార శాఖ రిజిస్ట్రారుగారికి వినతి పత్రములు సమర్పించారు. సమితి ప్రాంతములోని సహకార సంస్థల పరిస్థితి, వాటి అభివృద్ధి పథకములను గూర్చిన విజ్ఞాపన పత్రాన్ని సమితి అధ్యక్షులు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి రిజిస్ట్రారుకు సమర్పించారు. శ్రీ రావినూతల మోహనరావు రచించిన 'సువర్ణ సన్మాన పద్యములు శ్రీ సిబ్బెన మల్లికార్జునరావు రచించిన 'వృత్తమాల' శ్రీ చంద్రశేఖరంగారికి సమర్పించారు. సమితి కార్యాలయంలో తేనీటి విందు నిచ్చారు.

పౌరసన్మానము

సాయంత్రము జట్‌ప్రోలు క్లబ్ మైదానములో శ్రీ ఎం. వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన పౌర సభలో శ్రీ జి. చంద్రశేఖరంగారికి ఘన సన్మానం జరిగినది. గ్రామీణ బ్యాంకువారు విలువైన పట్టు పీతాంబరములు, చేనేత సహకార సంఘమువారు జరీ దోవతులు, ఖండువాలు, శ్రీ చంద్రశేఖరంగారికి సమర్పించారు. శ్రీ పి. సుబ్రహ్మణ్యనాయుడు, శ్రీ కె. ఎల్. నారాయణరావుగార్లు శ్రీ చంద్రశేఖరంనాయుడుగారి ప్రజ్ఞా ప్రాభవాలను ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

సన్మానానికి సమాధానమిస్తూ, దరిద్రనారాయణులను బాగుచేసే సంస్థే ఈ సహకార సంస్థ అని, అయితే తగిన ప్రచారము లేదని, ఆచరణలో కూడా బాగా లేదని శ్రీ జి. చంద్రశేఖరం అన్నారు. శ్రీ పి. వెంకట్రావు రెడ్డి కృతజ్ఞతాభివందనములు తెల్పారు. రాత్రి గ్రామీణ బ్యాంకు భవనములో గొప్ప విందు జరిగింది.

బంజర్ల కేటాయింపుపై ప్రభుత్వవైఖరిలో మార్పు

వ్యవసాయ కూలీలకు 22 వేల ఎకరాలు మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 14

సైనికులు విడుదలయ్యే సైనికులకు రాష్ట్రంలోని బంజరు భూములన్నిటినీ కేటాయించే సమస్యను పునఃపరిశీలించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన గత ఉత్తర్వును సడలించింది.

దీనిప్రకారం ప్రభుత్వం భూములేవి వ్యవసాయ కూలీలకు 22,000 ఎకరాల భూమిని కేటాయించింది. 1963-64 నుండి మూడేళ్ళలో ఈ భూముల్లో 5 200 కుటుంబాలకు పునరావాసం కల్పిస్తారని తెలుస్తున్నది. అందుకయ్యే వ్యయం సుమారు రు 71 లక్షల.

బ్రిటన్‌లో ఉన్న వాటిమాదిరిగా ఈ భూములకు పెక్కు సహకారసేద్య సంఘాలను నెలకొల్పాలనికూడా యోచిస్తున్నారు.

సహకారసేద్యం ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి గతిని అభివృద్ధి చెందటం ప్రారంభించిందని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. కొన్ని ప్రయోగాత్మక ప్రాజెక్టులను నిర్వహిస్తున్నట్లు ప్రజలు అమితోత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. సమిష్టి సహకారసేద్య సంఘాలుగా ఏర్పడటానికి ముందుకు వస్తున్నారు.

ఈవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుకు పెక్కు ప్రతిపాదనలు అందినట్లు తెలుస్తున్నది. పెనుకొండతాలూకాలో 20 ఏళ్ళకు కౌలుకు తీసుకున్న ప్రయివేటు భూములకు సమిష్టి వ్యవసాయ పద్ధతిని 8 సహకార సంఘాలను నెలకొల్పనున్నాయి.

భూములేవిధంగా స్థిరనివాసం కల్పించే కార్యక్రమం 1963-64 నుండి ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో ఎన్నికచేసిన బ్లాకుల్లో మాత్రమే నిర్వహించాలని రెవెన్యూశాఖ వివిధ శాఖలకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలుస్తున్నది.

సిరిమావోకు చౌ కొత్త సందేశం

కొలంబోకు రాయబారి పెరీరా రాక

కొలంబో, మే 15: పెకింగ్‌లోని చైనా రాయబారి శ్రీ వి. టి. పెరీరా సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకేకు చైనా ప్రధాని వద్దనుండి కొత్త సందేశం తెచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీ పెరీరా నిన్నరాత్రి కొలంబో వచ్చారు. నేడు వారు ప్రధానిని కలుసుకుంటారు. వారిరువురు కలసి ఇటీవల ప్రారంభమైన పెకింగ్, ఢిల్లీ వెళ్లివచ్చిన దౌత్యాధికారి భారత్-చైనా సంఘర్షణకు సంబంధించిన పరిణామాలను సమీక్షించగలరని అనుకుంటున్నారు.

సందేశంలోని విషయాలేమిటో తెలియవు. కాని భారత ప్రధాని శ్రీ నెహ్రూ మే 1 వ తేదీన ప్రధాన లేఖను అందుకున్నాననే శ్రీ చౌ

రాజధాని వార్తలు

ఆంధ్రనుండి బియ్యం ఎగుమతి

ఇంతవరకు 1,45,000 టన్నులు సేకరణ

హైదరాబాద్, మే 13: అయిదు లక్షల టన్నులలో ఆంధ్రప్రదేశ్‌నుంచి ఇంతవరకు 1,45,000 టన్నుల బియ్యం సేకరించబడిందని, 70 వేల టన్నులు ఎగుమతి అయిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వంచదారకొరతకూడాకుత్రిమముగా కల్పించబడిందేనని, ప్రతినెలా రాష్ట్రములో ప్రజల అవసరము 7,500 టన్నులుపుంటే 8 వేల టన్నులు సరఫరా అవుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. మొదట వారములో నెల మొత్తము కోటాలో సగము ముందే ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నిన్న సాయంత్రము జరిగిన విశాల హైదరాబాదులోని హోటల్ యజమానులు, మిఠాయి దుకాణదార్లు, రొట్టెల దుకాణదార్లు హైదరాబాద్, సికింద్రాబాదు సంఘాలు రెంటికీ తగ్గినంత వంచదార కోటా ఇప్పించాలని కోరుతూ తీర్మానించారు.

శ్రీయుతులు బి. సుందరరావు, సీతారామారావు, హుస్సేన్ జైదిత్, సయ్యద్ రహమత్‌అలీ వంచదార కొరత వలన వర్తకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

హోటల్ యజమానులు, మిఠాయి వ్యాపారస్థుల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేయడానికి ఆంధ్రప్రదేశ్ హోటల్ల సంఘం అధ్యక్షుడు శ్రీ పుట్టనయ్య అధ్యక్షతను ఒక రాయబార సంఘమును ఏర్పాటు చేశారు.

ఎస్. ఎస్. ఎల్. సి పరీక్ష

స్త్రీలు ప్రయివేటుగా వెళ్ళే సౌకర్యం తిరిగి అమలు

హైదరాబాద్, మే 14: పాఠశాలలో చదవకుండా ప్రయివేటుగా ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరయ్యే సౌకర్యాలను మహిళలకు పునరుద్ధరింపజేస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. అయితే, ఈ విధంగా హాజరయ్యే స్త్రీలు పరీక్షకు హాజరయ్యేనాటికి పదిహేను సంవత్సరాల వయస్సు నిండినవారై ఉండాలి. వీరు మార్చికి లేదా అక్టోబరు పరీక్షకైనా హాజరు కావచ్చును. ఇదివరలో మహిళలకు గల సౌకర్యాలన్నీ 1956 లో రద్దు చేశారు. కొత్త ఉత్తర్వు తక్షణం అమలులోనికి వస్తుంది. ఇందువల్ల వచ్చే అక్టోబరు పరీక్షలకు ప్రయివేటుగా మహిళలు హాజరు కావచ్చును.

6, 7 తరగతులకు పాఠ్యపుస్తకాలు

రచయితల, సంపాదకుల సంఘం ఏర్పాటు

హైదరాబాద్, మే 14: పాఠ్య పుస్తకాల జాతీయకరణ పథకంక్రింద 1964—65, 1965—66 సంవత్సరాలకు విజ్ఞాన శాస్త్రం, గణితం, సామాన్యశాస్త్రం, సాంఘిక శాస్త్రాలు, తెలుగు ప్రథమ, ద్వితీయ భాషల్లో పుస్తకాలను తయారు చేయటానికి నిన్న రచయితలు, సంపాదకుల కమిటీని ఏర్పాటు చేశారు.

1963—64 నకు 5 వ తరగతికి పెట్టదలచిన పాఠ్య పుస్తకాలను అనుకున్న ప్రకారం విడుదల చేశారు. 1964—65, 1965—66 ల్లో వరుసగా 6, 7 వ తరగతులకు ఈ పథకంక్రింద పాఠ్య పుస్తకాలను తయారు చేస్తారు.

అఖిలభారత సదస్సులకు ఉపాధ్యాయుల ఎన్నిక

రాష్ట్ర విద్యాశాఖ కృషి

హైదరాబాద్, మే 14: విశ్వ విద్యాలయ విరాళాల సంఘం ఏర్పాటు చేసిన అఖిలభారత సదస్సులలో పాల్గొనటానికి రాష్ట్రంలోని బహుళార్థ పాఠశాలలు, హైయ్యర్ సెకండరీ పాఠశాలల్లో పని చేస్తున్న మిక్కిలి తులైన సభ్యులను విద్యాశాఖ ఎన్నిక చేసి పంపింది.

ఈ సదస్సులు వివిధ కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. ఢిల్లీలో ఫిజిక్స్, పూనాలో కెమిస్ట్రీ, మద్రాసులో జీవశాస్త్రం, రాజస్థాన్‌లో గణితం హైదరాబాదులో సామాన్య శాస్త్రాలపై ఈ సదస్సులు జరుగుతున్నాయి.

ఇక ప్రయోగాత్మక సదస్సులని చెబుతున్నారు. ఇవి 1½ నెలలనుండి—2 నెలల వరకు జరుగుతాయి

పాఠ్య విషయాన్ని అభివృద్ధి పరచటం ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచటం, బోధనా ప్రమాణాన్ని, పాఠ్య పుస్తకాల ప్రమాణాన్ని పెంచటానికి, ఉపాధ్యాయులు నవీన భావాలను బాగా అర్థం చేసుకుని విద్యార్థులకు శాస్త్రాల పట్ల ఎక్కువ మక్కువను కలిగించేందుకు తోడ్పడటానికి ఈసదస్సులు ఉద్దేశిస్తున్నాయి.





డిస్ట్రిబ్యూటరు :-

ఆంధ్ర మరియు సీడెడ్: మెసర్స్ వాహినీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు - విజయవాడ.

నైజాం: చిత్రలోక్ 4.2-41 సుభాన్ రోడ్, సికిందరాబాదు.

మైసూరు: శారదా మూవీస్, బెంగుళూరు.

త్రివేంద్రంఉపఎన్నికలో ఐదుగురి అరెస్టు

త్రివేంద్రం, మే 15: త్రివేంద్రం నియోజకవర్గంలో నేడు ఉపఎన్నికలలో పోలింగు సందర్భంలో ఎవరేవో చెప్పి ఓటు వేయడానికి వచ్చిన 5 గురిని పోలీసులు అరెస్టు చేశారు.

ఇక్కడ జరుగుతున్న ఉపఎన్నికలో మధ్యాహ్నానికల్లా 40-50 శాతం ఓట్లు పోలైనట్లు తెలుస్తున్నది.

సువర్ణనియంత్రణ ఉత్తర్వులకు స్వర్ణకార యువదంపతుల బలి

న్యూఢిల్లీ, మే 14: స్వర్ణకారదంపతులు విషంపుచ్చుకొని ఆత్మహత్య చేసుకున్న ఉదంతం ఒకటి నేడు బయటపడింది.

ఆశవాలను స్వర్ణకారుని తల్లి పనిలోంచి తిరిగివచ్చినప్పుడు చూచింది.

"కుటుంబ బాధలవల్ల, బంగారంనిబంధనల వల్ల ఏర్పడినకష్టం మాలంగాను తాము ఈ పనిచేశామని వారు వ్రాసిపెట్టిన ఉత్తరం ఒకటి పోలీసులకు దొరికింది.

భర్తవయస్సు 21, భార్యవయస్సు 18.

బంగారు నిబంధనలకు వ్యతిరేకంగా, ఢిల్లీ, మీరట్‌లోని స్వర్ణకారు నేడు నిరాహారదీక్ష ప్రారంభం చేశారు. ఇది మూడురోజులపాటు సాగుచుంది.

అమృతసర్, జయపూర్‌లలో స్వర్ణకారులు నిరాహారదీక్ష ప్రారంభించేరు.

బంగారు నిబంధనల ఉత్తర్వువల్ల అమృతసర్‌లో వందలకొద్దీ స్వర్ణకారులు నిరుద్యోగులైనారు.

జయపూర్‌లో నిరాహారదీక్ష పూనడానికి ముందు స్వర్ణకారుల పెద్ద ఊరేగింపులేవదీశారు. తర్వాతసభ జరిపారు. ఆ సభలో బంగారు నిబంధనల ఉత్తర్వులు ఉపసంహరించవలసిందని, నిరుద్యోగి స్వర్ణకారులకు ఉద్యోగాలు చూపించవలసిందని కోరారు.

దక్షిణాఫ్రికా చట్టాలలో స్టాలిన్ పాలనతాలూకు నికృష్టలక్షణాలు

జనీవా, మే 15: దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన చట్టాలలోనూ, విధానాలలోనూ స్టాలిన్ పరిపాలన తాలూకు నికృష్టమైన లక్షణాలను అనుకరిస్తోందని అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తలసంఘం నేడు ఆరోపించింది.

ఈసంఘంలో కమ్యూనిస్టేతర ప్రపంచానికెందిన ప్రముఖ న్యాయవాదులు ఉన్నారు. సమితి అర్థిక, సాంఘికమండలిలో సమాలోచనలు జరిపేటప్పుడు దీనికి ఉన్నది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం మే 2 వ తేదీన ఆమోదించిన సాధారణ శాసన సవరణచట్టాన్ని గూర్చి ఈ సంఘం ఒక ప్రకటనవేసింది.

ఆ చట్టంలోని అంశాలను పరిశీలించిన మీదట సంఘం ఇలా పేర్కొన్నది: "దక్షిణాఫ్రికా ఇప్పుడు పోలీసురాజ్యంకంటే కూడా అధ్వాన్నంగా ఉంది. తన శాసనాలలోనూ, విధానాలలోనూ అది స్టాలిన్ పరిపాలన తాలూకు నికృష్టమైన లక్షణాలను అనుకరిస్తోంది.

తావలెను

రోమన్‌శాల్వలకు, పార్టుటైం ఏజెంట్లు కావలెను. ఉచిత నమూనాలకు వ్రాయండి: Roman Knitting Works Regd., Ludhiana-9.

అడ్వాన్సు పొందండి

300, 600 లేక 1200రూ॥, 50వ.పైన 1రూ॥లేక 2 రూ॥వొప్పున ప్రతిరోజూ, రెండు యేండ్లలో తిరిగిచెల్లించు పద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.

SUJATA (Pri) LTD., (40), Qutab Road, Delhi.





Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad. 42703.